PRGI NO: TGTEL/25/A2356


# మేకార్తి దినపత్రిక

గురువారం 15-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 135 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# ప్రతి కుక్క కాటుకు..

## భారీ జరిమానా: రాష్ట్రాలకు సుప్రీంకోర్టు హెచ్చరిక





దిల్లీ: వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటు కు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. పేజి 2లో ▶

# ఇరాన్‌లో ఆందోళనలు: వందలు కాదు..




ఇరాన్‌లో అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనల్లో భారీ సంఖ్యలో మరణాలు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఆరు వందల మందికి పైగా చనిపోయినట్లు అధికారిక సమాచారం రాగా.. 2లో

# సార్లంకపల్లె అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉండాలి:

## సీఎం చంద్రబాబు ఆదేశం

- నగదు సాయం: ప్రమాదంలో సర్వం కోల్పోయిన ప్రతి కుటుంబానికి తక్షణ సాయంగా ?25,000 నగదు అందజేస్తున్నారు.
- కొత్త ఇళ్లు: ఇళ్లు కోల్పోయిన 38 కుటుంబాలకు శాశ్వత ప్రాతిపదికన కొత్త ఇళ్లను మంజూరు చేయాలని సీఎం ఆదేశించారు.
- తాత్కాలిక వసతి: ఇళ్లు పూర్తయ్యే వరకు బాధితులకు అవసరమైన వసతి, భోజన సదుపాయాలు మరియు ఇతర నిత్యావసరాలను అందించాలని స్పష్టం చేశారు.



2లో

# 18న మేడారం తరలి వస్తున్న ప్రభుత్వం

అభివృద్ధి పనులకు సిఎం చేతులమీదుగా ప్రారంభం

ఆదేరోజు కేబినెట్ భేటీ కూడా ఇక్కడే ఏర్పాటు

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క





మేడారంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు. జనవరి 18న మేడారంలో దేవాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం విచ్చేయనున్నారని తెలిపారు. ఇక్కడే కేబినెట్ సమావేశం సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అంటే.. ఆ రోజు రాష్ట్ర ప్రభుత్వమే మేడారంనకు తరలి వస్తుందన్నారు. మేడారం వచ్చే భక్తులకు త్వరితగతిన అమ్మవార్ల దర్శనం జరిగేలా చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులను ఆదేశించారు సీతక్క. కనీసం మూడు రోజుల పాటు సంప్రదాయ భక్తులు మేడారంలోనే బస చేస్తారని వివరించారు. అందుకు వారికి అవసరమైన వసతులను కల్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా, తాగునీరు, శానిటేషన్ సమస్యలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారామె. అలాగే.. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని పోలీసులకు స్పష్టం చేశారు మంత్రి. సామాన్య భక్తులు ఆర్టీసీ బస్సుల్లో తరలివస్తారని.. ఈ మార్గంలో నడిచే బస్సుల పర్యవేక్షణ ఉండాలని ఆర్టీసీ సంస్థ ఉన్నతాధికారులకు సూచించారు.

# ఆ రెండు కేసుల విచారణకు.. సజ్జనార్ నేతృత్వంలో సిట్



హైదరాబాద్: నారాయణపేట జిల్లా మద్దూర్, హైదరాబాద్ సీసీఎస్‌లో నమోదైన కేసులపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటుచేసింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో 8 మందితో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కావలి వెంకటేశ్ అనే వ్యక్తి సీఎం ఫొటోలను అసభ్యకరంగా రూపొందించి వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. దీనిపై కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 11న కేసు నమోదైంది.

తాజాగా మహిళా ఐఏఎస్‌ను కించపరుస్తూ వార్తలను ప్రచారం చేయడంపై సీసీఎస్‌లో కేసు నమోదు చేశారు.

పేజి 2లో ▶

# కేటీఆర్‌కు మరో అరుదైన గౌరవం.. కొలంబియా బిజినెస్ స్కూల్‌లో ప్రసంగించాలని ఆహ్వానం



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. బీఆర్ఎస్ హయాంలో మంత్రిగా ఆయన చేసిన అసాధారణ కృషిని, తెలంగాణను ప్రపంచపటంలో సమున్నత స్థాయిలో నిలిపిన తీరును గుర్తిస్తూ.. అంతర్జాతీయ వేదికలపై ఆయన ఆలోచనలను పంచుకోవాల్సిందిగా ఆహ్వానం అందింది. సాంకేతికత, పాలన, సుస్థిర అభివృద్ధి, పట్టణ అభివృద్ధి, ఆర్థిక వృద్ధిపై ఆయనకు ఉన్న లోతైన అవగాహన ప్రపంచవ్యాప్తంగా విద్యా, విధాన నిర్ణేత, వ్యాపార వేదికలపై బలమైన ముద్ర వేసింది. ఈ క్రమంలో న్యూయార్క్ నగరంలోని కొలంబియా బిజినెస్ స్కూల్ లో 2026 ఏప్రిల్ 4న జరగనున్న '21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ లో ప్రసంగించాలని కేటీఆర్‌కు ఆహ్వానం అందించింది. ఈ సదస్సును నిర్వహించే విద్యార్థి విభాగం 'సౌత్ ఆసియా బిజినెస్ అసోసియేషన్ ఈ మేరకు ఆయనను ఆహ్వానించింది. భారతదేశ వ్యాపార, ఆవిష్కరణ, విధాన నిర్ణయ రంగాలపై మేధోమథనం జరిగే ప్రపంచంలోని అత్యున్నత వేదికలలో 'ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ ఒకటి.

# కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర

- రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు
- సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- మేడారం జాతర ఏర్పట్లపై మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క



2లో

# 'వీబీ జీరామ్ జీ'తో ఉపాధి కూలీల ఆదాయం రెట్టింపు: బండి సంజయ్



కరీంనగర్: 'వీబీ జీరామ్ జీ' పథకంతో ఉపాధి కూలీల ఆదాయం రెట్టింపు అవుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. "ఈ పథకం ద్వారా ఏడాదికి 200 రోజుల ఉపాధి దొరుకుతుంది. పనుల విషయంలో కేంద్రం జోక్యం ఉండదు. ఈ పథకం కోసం గతంలో కంటే అదనంగా రూ.17 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. తెలంగాణలో ఈ పథకం అమలుకు అదనంగా రూ.340 కోట్లు ఇవ్వబోతున్నాం. రైతులకు న్యాయం చేసేలా దీన్ని తీసుకొచ్చాం. వ్యవసాయ సీజన్‌లో ఈ పథకం పనులు జరగవు. దీంతో కూలీలు అందుబాటులో ఉంటారు" అని తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్ ప్రారంభం



2లో

# విజయవాడలో కారు బీభత్సం కేసు.. రౌడీషీటర్లు అరెస్ట్



విజయవాడ: మద్యం మత్తులో బబ్బూరి గ్రౌండ్స్ వద్ద కారును నిర్లక్ష్యంగా, అతివేగంగా నడిపి బీభత్సం సృష్టించిన ఘటనలో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. 2లో

# సంపాదకీయం

## సిద్ధ శివ కలహ కర్ణాటకం

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవికై కుమ్ములాటలు జరుగుతున్నాయి. తాను నిర్వహిస్తున్న ఆ ఉన్నత పదవిని నిలుపుకునేందుకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ పదవిని ఆకాంక్షస్తున్న ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్ మధ్య పెరిగిపోతున్న విభేదాల గురించి ఇటీవలి వారాలలో కర్ణాటకలోని వార్తాపత్రికలు అన్నీ పుంఖానుపుంఖాలుగా వార్తలు ప్రచురించాయి. 2023 మేలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు-- సిద్ధరామయ్య మొదటి రెండు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటారని, ఆ తరువాత డి.కె. శివకుమార్ ఆ పదవిలోకి వస్తారని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం చెప్పినట్టు ఉప ముఖ్యమంత్రి అనుయాయులు గట్టిగా గుర్తు చేస్తున్నారు. ఈ వాదనతో సిద్ధరామయ్య మద్దతుదారులు ఏకీభవించడం లేదు. రెండున్నర సంవత్సరాల గడువు ముగిసిపోయింది. అయినా కాంగ్రెస్ జాతీయ నాయకత్వం మౌనంగా ఉండిపోగా బెంగళూరులో ఉదయం ఉపాహార, మధ్యాహ్న భోజన, రాత్రి విందు సమావేశాలు జోరుగా జరుగుతున్నాయి. శాసనసభ్యుల, కుల సంఘాల నాయకుల మద్దతును తమకు అనుకూలంగా కూడగట్టుకునేందుకు ప్రధాన నాయకులు ఇరువురూ ప్రయత్నిస్తున్నారు.

నాయకత్వ వివాదాన్ని దాటి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు మొత్తంగా ఎలా ఉందనే విషయాన్ని నిశితంగా పరిశీలించేందుకు ఈ కాలమ్‌ను ఉద్దేశించాను. గత శాసనసభ ఎన్నికల ముందు నెలల్లో కర్ణాటకలో పరిస్థితులు ఎలా ఉన్నాయో తొలుత గుర్తు చేసుకుందాం. అప్పట్లో మీడియాలో అజాన్, హిజాబ్, హలాల్, లవ్ జిహాద్ తదితర అంశాలపై వార్తలే ఎక్కువగా ఉండేవి. అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎప్పటిలాగానే ప్రజల్లో మతపరమైన విభేదాలను రెచ్చగొట్టడం ద్వారా అధికారాన్ని మళ్లీ కైవసం చేసుకునేందుకు ఆరాటపడింది.

తమ పాలన తీరుతెన్నులను ప్రజలు హర్షించడంలేదన్న వాస్తవాన్ని గుర్తించి, ముస్లింల పట్ల వ్యతిరేకతను రెచ్చగొట్టడం ద్వారా హిందువులలో మద్దతును కూడగట్టుకుని ఎన్నికలలో విజయం సాధించేందుకు ప్రయత్నించింది. కర్ణాటక అదృష్టం బాగుండి బీజేపీ వ్యూహం విఫలమయింది. కాంగ్రెస్ మంచి మెజారిటీతో విజయం సాధించింది. సిద్ధరామయ్య ముఖ్యమంత్రి అయ్యారు. మతతత్వ ఉద్రిక్తతలను గణనీయంగా తగ్గించడంలో ఆయన ప్రభుత్వం సఫలమయిది. కర్ణాటక జనాభాలో ముస్లింలు 13 శాతం మేరకు ఉన్నారు. క్రైస్తవులు కూడా చెప్పుకోదగిన సంఖ్యలో ఉన్నారు. ఈ రెండు మైనారిటీ మత వర్గాల వారు మే 2023 నుంచి, అంతకు ముందు నెలలు, సంవత్సరాలలో కంటే నిశ్చిత భద్రతాభావంతో మనుగడ సాగిస్తున్నారని నిస్సందేహంగా చెప్పవచ్చు.

కర్ణాటకలో కాంగ్రెస్‌ను అధికారానికి తీసుకువచ్చిన అంశాల్లో ముఖ్యమైనవి ఐదు హామీలు: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం; గృహిణులకు నగదు బదిలీలు; ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, అదనపు ఆహార ధాన్యాలు; విద్యావంతులు అయిన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి. సిద్ధరామయ్య ప్రభుత్వం ఈ హామీలను ఏ మేరకు నెరవేర్చింది? ఈ విషయమై సాధికారికమైన అధ్యయనాలు జరగలేదు. అయితే ఆ హామీ పథకాలు చెప్పుకోదగిన విధంగా విజయవంతమయ్యాయని, లక్షలాది కుటుంబాలకు సామాజిక భద్రత సమకూరిందని స్వతంత్ర పరిశీలకులు ఘంటాపథంగా సూచిస్తున్నారు.

మత సామరస్యం, లక్ష్యిత సంక్షమం అనేవి సిద్ధరామయ్య ప్రభుత్వ విజయాలు అనడంలో సందేహం లేదు. 31 నెలల కాంగ్రెస్ పాలన సాధించిన మరేవైనా విజయాల గురించి చెప్పడం అసాధ్యం కాకపోయినప్పటికీ, కష్టమే. పరిపాలనా పరమైన ఉదాసీనత, అసమర్థత ముఖ్యంగా రాష్ట్ర రాజధాని బెంగళూరులో కనిపిస్తున్నాయి. అధ్వానమైన రోడ్ల పరిస్థితులు, తరచూ ట్రాఫిక్‌జామ్‌లు నగరవాసులకు నరకాన్ని చవి చూపిస్తున్నాయి. భారత్‌లో ఐటీ విప్లవానికి మారుపేరుగా ఉన్న బెంగళూరు నగరంలో ప్రగతి స్తంభించిపోయిందని, మౌలిక సదుపాయాలు క్షణించిపోతున్నాయని జాతీయ, అంతర్జాతీయ మీడియాలో వ్యాసాలు అనేకం వెలువడ్డాయి. ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతుండడంతో బెంగళూరు ఇన్‌చార్జి మంత్రి కూడా అయిన ఉపముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ అంతర్జాతీయ విమానాశ్రయమున్న నగర ఉత్తరప్రాంతం, సాఫ్ట్‌వేర్, బయోటెక్ కంపెనీలు ఉన్న దక్షిణ ప్రాంతం మధ్య ఒక సొరంగ మార్గాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు. దీనివల్ల ఇంజినీర్లు తదితర వృత్తి నిపుణులు, వైట్‌కాలర్ ఉద్యోగుల సులభ ప్రయాణాలకు సౌలభ్యమేర్పడడంతో పాటు నగర పౌరులకు ఇతోధిక మేలు జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి విశ్వసిస్తున్నారు. అయితే ప్రభుత్వ కార్యక్రమాలలో దేనినైనా 'తెల్ల ఏనుగు' (ప్రభుత్వానికి ఆర్థిక గుదిబండ, ప్రజలకు అల్ప ప్రయోజనమూ కలిగించేది) అని వర్ణించవలసింది ఏదైనా ఉంటే అది ఈ టన్నెల్ ప్రాజెక్టేనని చెప్పితీరాలి.

రవాణా రంగ అగ్రగామి భారతీయ నిపుణులు భారత్ ఉద్దండులు అయిన రవాణా నిపుణులు బెంగళూరులోని సుప్రసిద్ధ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ఉన్నారు. ఉపముఖ్యమంత్రి ప్రతిపాదించిన సొరంగమార్గం ప్రణాళిక వివేకవంతమైనది కాదని, అది ఆచరణయోగ్యం కాదని ఆ నిపుణులు స్పష్టం చేశారు. నగర భూగర్భం చాలా సంక్లిష్టమైనది కావడంతో పాటు ప్రతిపాదిత సొరంగ మార్గం ప్రైవేట్ వాహనాల యజమానులకే ఎక్కువ అనుకూలంగా ఉన్నందున ఆ టన్నెల్ ప్రాజెక్టును చేపట్టక పోవడమే మంచిదని వారు గట్టిగా చెప్పారు. నగర రవాణా సమస్యలకు సరైన పరిష్కారం సిటీ బస్సుల సంఖ్యను ఇతోధికంగా పెంచి ప్రస్తుతమున్న మెట్రో వ్యవస్థతో దానిని సమన్వయం చేయడమేనని ఐఐఎస్ నిపుణులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ప్రతిస్పందన ఏమిటి? ఆ నిపుణులతో చర్చించడం కాదు కదా. వారితో సమావేశమవడానికి సైతం ఉప ముఖ్యమంత్రి శివకుమార్ నిరాకరించారు. తాను ప్రతిపాదించిన ప్రాజెక్టును అమలుపరిచేందుకే ఆయన కృతనిశ్చయంతో ఉన్నారు. దానివల్ల ప్రభుత్వ ఖజానాపై చాలా భారం పడుతుందన్న వాస్తవాన్ని ఆయన పూర్తిగా ఉపేక్షస్తున్నారు!

శివకుమార్ రాజకీయాలలో ఆకాంక్ష తత్వం, తొందరపాటు స్పష్టంగా కనిపిస్తాయి. ఇదిలావుండగా ఆత్మ విశ్వాసంతో సదా ప్రశాంతంగా ఉండే రాజకీయవేత్త అయిన సిద్ధరామయ్య తన పదవిని నిలబెట్టుకునేందుకే అధిక ప్రాధాన్యమిస్తున్నట్టుగా కనిపిస్తున్నది. ప్రజాబలం మెండుగా ఉన్న నాయకుడు ఆయన. కర్ణాటక చరిత్రలో అత్యధిక కాలం అధికారంలో ఉన్న మొదటి ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య గణుతికెక్కారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మధ్య అధికార కుమ్ములాటలు పాలనా వ్యవహారాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి. పాలనాదక్షులు అయిన కేబినెట్ మంత్రులు పలువురు ఉన్నప్పటికీ ప్రధాన నాయకుల మధ్య వివాదాల మూలంగా వారూ తమ తమ మంత్రిత్వ శాఖల విధులపై దృష్టిని కేంద్రీకరించలేక పోతున్నారు.

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం అసమర్థత మూలంగా కర్ణాటకలో ఆ పార్టీ సమస్యలు మరింతగా మిక్కుటమవుతున్నాయి. కాంగ్రెస్‌లో అనేక అధికార కేంద్రాలు ఉండడమే ఇందుకు కారణం. కర్ణాటకకు చెందిన మల్లికార్జున్ ఖర్గే కాంగ్రెస్ అధ్యక్షుడు. రాష్ట్ర ముఖ్యమంత్రి పదవీ వివాదం పరిష్కారంలో పార్టీ హైకమాండ్ వైఖరిని నిర్ణయాత్మకంగా ప్రభావితం చేయగల స్థానంలో ఆయన ఉన్నారు. అయితే ఆయన సోనియా, రాహుల్ పట్ల అమిత గౌరవ విధేయతలతో వ్యవహరించే నాయకుడు. దీనికి తోడు ప్రియాంకగాంధీ కూడా కర్ణాటక వ్యవహారాలలో ఆసక్తి చూపుతున్నట్టుగా కనిపిస్తోంది. ఈ కారణంగా ఏఐసీసీలో నాలుగు విభిన్న అధికార కేంద్రాలు ఉన్నాయి. సిద్ధరామయ్య, శివకుమార్‌ల మద్దతుదారులు ఆ నలుగురికీ తమ వాదనలు వినిపించవలసి ఉంటుంది. మరి రాష్ట్ర కాంగ్రెస్ సమస్యలు మరింతగా సంక్లిష్టమై పోవడంలో ఆశ్చర్యమేముంది?

స్థానిక దినపత్రికలలో వెలువడుతున్న వార్తలను పరిశీలిస్తే, కర్ణాటక ప్రస్తుత వర్తమాన అభ్యుదయానికి, భావి ప్రగతికి ఎంతో ముఖ్యమైన విషయాలకు తగు ప్రాధాన్యం లభించడమే లేదు. మీడియా శ్రద్ధాసక్తులు ఎంతకూ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మధ్య నడుస్తున్న పదవీ వివాదం మీదే ఉంటున్నాయి. ఆ మాటకు వస్తే ఈ ఇద్దరు ప్రధాన నాయకులు తమ అధికార పెనుగులాటపై మినహా మరే ప్రజాసంబంధిత విషయమై రవ్వంత శ్రద్ధ చూపడం లేదని కొన్నిసార్లు అనిపిస్తున్నది. కర్ణాటక పురోగతి విషయమై సిద్ధరామయ్యకు ఒకప్పుడు ప్రగతిశీల దార్శనికత ఉండేది. ఇప్పుడు ఆయన పాలనలో అటువంటిదేమీ కనిపించడం లేదు.

## సార్లంకపల్లె అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉండాలి:

మొదటి పేజీ తరువాయి

అమరావతి: కాకినాడ జిల్లా సార్లంకపల్లెలో జరిగిన అగ్నిప్రమాదంపై మంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సంక్రాంతి పండుగ సమయంలో ఈ అగ్నిప్రమాదం విషాదాన్ని తెచ్చిందన్నారు. గ్రామంలో ఉన్న 38 తాటాకు ఇళ్లు కాలిపోయాయని.. బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు.

బాధిత కుటుంబాలకు అందిస్తున్న సాయాన్ని హోంమంత్రి అనిత, ఇతర అధికారులు ఆయనకు వివరించారు. తక్షణసాయంగా ఒక్కో కుటుంబానికి రూ.25వేల నగదు అందజేస్తున్నామని తెలిపారు. ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి కొత్త ఇల్లు మంజూరు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. అప్పటివరకు వారికి అవసరమైన వసతి, ఇతర సహాయం అందించాలన్నారు. ప్రమాదంలో కాలిపోయిన డాక్యుమెంట్లు, ఆధార్ కార్డులు ఇచ్చేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు అందే సాయంపై మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షంచాలని సూచించారు.

## ఇరాన్‌లో ఆందోళనలు: వందలు కాదు..

మొదటి పేజీ తరువాయి

ఈ సంఖ్య రెండు వేల వరకు ఉండొచ్చని ఇరాన్ అధికారులు సంకేతాలిచ్చారు. అక్కడ పెరుగుతోన్న హింస చాలా భయపెడుతోందని ఐరాస మానవ హక్కుల సంఘం కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే సమయంలో ఇరాన్‌కు చెందిన వెబ్‌సైట్ మాత్రం ఇటీవల ఆందోళనల్లో పది వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సంచలన కథనంలో పేర్కొంది.

కనీవినీ ఎరుగని హింస..!

దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల్లో పౌరులతో పాటు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థతో ఇరాన్ అధికారులు వెల్లడించారు. ఈ మరణాల వెనక ఉగ్రవాదులు ఉన్నారని ఆరోపించారు. మరోవైపు ఇటీవల ఘర్షణల్లో 12 వేల మంది చనిపోయినట్లు 'ఇరాన్ ఇంటర్నేషనల్' కథనం పేర్కొంది. భద్రతా సంస్థలు, అధ్యక్ష కార్యాలయం, ప్రత్యక్ష సాక్షలు, వైద్యాధికారులు.. తదితర వర్గాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ అంచనా వేసినట్లు తెలిపింది. జనవరి 8, 9 తేదీల్లోనే ఈ మరణాలు చోటుచేసుకున్నాయని, ఓ ప్రణాళిక ప్రకారమే ఈ హింసాత్మక ఘటనలు జరిగాయని వెల్లడించింది. ఆధునిక ఇరాన్ చరిత్రలో ఈ తరహా హింస ఎన్నడూ చోటుచేసుకోలేదని పేర్కొంది.

మరణశిక్ష భయం..?

దేశవ్యాప్తంగా 31 ప్రావిన్సుల్లో 600లకుపైగా ప్రదేశాల్లో నిరసనలు కొనసాగినట్లు అమెరికా కేంద్రంగా నడిచే మానవ హక్కుల కార్యకర్తల వార్తా సంస్థ పేర్కొంది. వందలాది మంది మృతి చెందగా, 10వేలకు పైగా నిరసనకారులను అక్కడి పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపింది. అయితే, ఈ భయంకరమైన హింసాత్మక ఘటనలు ఇలాగే కొనసాగితే చాలా కష్టమని.. ఇరాన్ పౌరుల న్యాయమైన డిమాండ్లను తప్పక వినాల్సిందేనని ఐరాస మానవ హక్కుల హైకమిషనర్ పేర్కొంది. మరణాలు వందల సంఖ్యలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని ఆ సంస్థ అధికార ప్రతినిధి జెరెమీ లారెన్స్ పేర్కొన్నారు. అంతేకాదు.. అరెస్టైన వారిలో అనేక మందికి మరణశిక్ష పడవచ్చనే ఆందోళన వ్యక్తం చేశారు.

## విజయవాడలో కారు బీభత్సం కేసు.. రౌడీషీటర్లు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

సీసీ కెమెరాల ఆధారంగా నిందితులు ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు. కరుడుగట్టిన పాత నేరస్థులు, రౌడీ షీటర్లు.. కొండా యోహోవా అలియాస్ పెద్ద చిచ్చా, కొండా రమేష్ అలియాస్ చిన్న చిచ్చా, వీర్ల భార్గవ్‌లను అదుపులోకి తీసుకున్నామని నగర ఏడీసీపీ రామకృష్ణ తెలిపారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్టు చెప్పారు.

పెద్ద చిచ్చాపై 18 కేసులు, చిన్న చిచ్చాపై 42 కేసులు ఉన్నాయన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రిపేరు నిమిత్తం షెడ్డుకు వచ్చిన కారును వీరు.. జల్సాలకు వాడారన్నారు. రౌడీ షీటర్లపై నిరంతరం నిఘా ఉంటుందని ఏడీసీపీ తెలిపారు. ఆదివారం సాయంత్రం రౌడీషీటర్ల ర్యాష్ డ్రైవింగ్ కారణంగా పఠాన్ రిహాన్‌ఖాన్(10), మీడియా విలేకరి నాగేంద్ర, మరో ఇద్దరు గాయపడిన విషయం తెలిసిందే.

## ఆ రెండు కేసుల విచారణకు.. సజ్జనార్ నేతృత్వంలో సిట్

మొదటి పేజీ తరువాయి

ఐఏఎస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు రెండు తెలుగు న్యూస్ ఛానళ్లతో పాటు ఏడు యూట్యూబ్ ఛానళ్లపై బీఎన్ఎస్ 75, 78, 79, 351(1), 351(2) సెక్షన్ల కింద కేసులు పెట్టారు. ఈ రెండు కేసుల వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేయనుంది. సిట్‌లో సభ్యులుగా నార్త్ రేంజ్ జాయింట్ సీపీ శ్వేత, చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్, హైదరాబాద్ అడ్మిన్ డీసీపీ వెంకటలక్ష్మి, సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, విజిలెన్స్ అదనపు ఎస్పీ ప్రతాప్, సీసీఎస్ ఏసీపీ గురు రాఘవేంద్ర, సైబర్‌సెల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రెడ్డి, సైబర్‌సెల్ ఎస్సై హరీశ్ ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సంక్రాంతి పండగ సందర్భంగా పర్యాటక, సాంస్కృతిక శాఖల ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన 7వ అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభమైంది. ఇవాళ్టి నుంచి ఈనెల 15 వరకు నిర్వహించే ఫెస్టివల్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. స్వీట్ ఫెస్టివల్‌లో భాగంగా జాతీయ, అంతర్జాతీయ మిఠాయిలు, తెలంగాణ పిండి వంటలతో కూడిన 60 స్టాళ్లు అందుబాటులో ఉన్నాయి. 120 హ్యాండ్లూమ్, హ్యాండీ క్రాఫ్ట్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లైయర్స్, 15 రాష్ట్రాల నుంచి 55 దేశవాళీ కైట్ క్లబ్‌ల సభ్యులు పాల్గొన్నారు. ఫెస్టివల్‌లో వీక్షకులకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారు. ఈనెల 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ జరగనుంది.

## 18న మేడారం తరలి వస్తున్న ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

సమ్మక్క సారలమ్మ మహా మేడారం జాతరను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే అన్ని చర్యలు పూర్తి చేశామని మంత్రి సీతక్క వివరించారు. మేడారం జాతర అధికారిక వెబ్‌సైట్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. అలాగే.. మేడారం వాట్సప్ చాట్ బాత్‌తోపాటు మొబైల్ యాప్‌నూ విడుదల చేశారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో హెల్త్ క్యాంప్, టాయిలెట్ బాక్సులు, రూట్ మ్యాప్‌లు, ట్రాఫిక్ అప్‌డేట్‌లు, సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ, నీటి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాల సమాచారం కోసం వాట్సాప్ నంబర్ 7658912300 అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆమె వివరించారు.

## ప్రతి కుక్క కాటుకు..

మొదటి పేజీ తరువాయి

కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. "ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా? వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలి" అని న్యాయస్థానం స్పష్టం చేసింది.

పాతికేళ్లు పూర్తయ్యాయా.. మీ శిక్షకాలాన్ని ఎలా లెక్కిస్తున్నారు?

ఇక, వీధికుక్కలకు ఆహారం పెట్టే వారి గురించి మాట్లాడుతూ.. "మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం" అని ధర్మాసనం వెల్లడించింది.

దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబరులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల సమీపంలోని వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

## నారావారి పల్లెలో సంక్రాంతి సంబరాలు

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో నారా దేవాన్ష్ పలు పోటీల్లో పాల్గొని ఆకట్టుకున్నారు.పరదాల సంస్కృతికి పూర్తిగా భిన్నంగా, సొంతూరు నారావారిప్లలెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. క్రీడా పోటీల అనంతరం ఇంటికి వెళ్లే మార్గమంతా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ముఖ్యమంత్రి స్వయంగా తమ అర్జీలు స్వీకరించడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. చుట్టు పక్కల జిల్లాల నుంచి ప్రత్యేకంగా తరలివచ్చిన ప్రజలు కూడా చంద్రబాబుకు అర్జీలు అందజేశారు. సమస్యలు విన్న సీఎం చంద్రబాబు అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది.గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ, ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించడం వంటి చర్యలు చంద్రబాబు ప్రజాపాలనకు నిదర్శనంగా నిలిచాయి. నారావారిప్లలెలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానికంగా విశేష ఆదరణ లభించింది. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను భువనేశ్వరి, బ్రాహ్మణి పరిశీలించారు. సంబరాల్లో భాగంగా ఏర్పాటుచేసిన వివిధ క్రీడా పోటీల్లో దేవాంశ్ పాల్గొన్నాడు. ఆయా పోటీలను సీఎం, కుటుంబసభ్యులు తిలకించారు. అనంతరం విజేతలకు చంద్రబాబు, భువనేశ్వరి బహుమతులు అందజేశారు. అంతకుముందు ప్రజల నుంచి వినతిపత్రాలను సీఎం స్వీకరించారు.

## కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర

మొదటి పేజీ తరువాయి

ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గతంకన్నా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై డా. బీ.ఆర్ అంబేడ్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు,అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సబ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క?సారలమ్మ జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు,సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.

రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గ్దదెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్సులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా ద్రుష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు.

# ముస్తాబాద్ అయ్యప్ప సన్నిధానంలో కనువిందు చేసిన మకర జ్యోతి దర్శనం






మేకార్తి దినపత్రిక, జనవరి 14 ముస్తాబాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయం భక్తి పారవశ్యంతో పులకించిపోయింది. శ్రీ శ్రీ శ్రీ శాంతి స్వరూపులు రాజు గురు స్వామి ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పురస్కరించుకుని ఆలయ సన్నిధానంలో మకర జ్యోతి దర్శన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో మకర జ్యోతి దర్శనం శబరిమలలో వెలిగే మకర జ్యోతిని స్మరించుకుంటూ, ఇక్కడ ఏర్పాటు చేసిన జ్యోతిని దర్శించుకోవడానికి మాలధారణ స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా "స్వామియే శరణం అయ్యప్ప" అనే నామస్మరణతో మారుమోగింది. ఈ సందర్భంగా రాజు గురు స్వామి మాట్లాడుతూ, అయ్యప్ప అనుగ్రహం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. శబరిమలకు పయనమైన స్వాములు మకర జ్యోతి దర్శనం అనంతరం, మాల ధరించిన అయ్యప్ప స్వాములు శబరిమల యాత్రకు బయలుదేరారు. ఇరుముడి కట్టుకుని, అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకోవడానికి సిద్ధమైన స్వాములకు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఘనంగా వీడ్కోలు పలికారు.

**ముఖ్యాంశాలు:**
- పర్యవేక్షణ: రాజు గురు స్వామి.
- వేదిక: ముస్తాబాద్ అయ్యప్ప ఆలయ సన్నిధానం.
- సందర్భం: మకర జ్యోతి దర్శనం మరియు శబరిమల యాత్ర ప్రారంభం.

ముత్యాల రాజు రిపోర్టర్

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్:



మేకార్తి దినపత్రిక జనవరి 14 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

పుట్టిన రోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అధినేత జోగినిపల్లి సంతోష్ కుమార్ హరిత సేనలో పాల్గొని మల్లాపూర్ లోని ఇంటి ఆవరణలో మొక్క నాటడం జరిగింది .మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా హైదరాబాద్ మల్లాపూర్ లోని మా ఇంటి ఆవరణలో స్నేహితులతో కలిసి మొక్క నాటడం సంతోషంగా ఉంది .మా గురువు జోగినపల్లి సంతోష్ కుమార్ మరియు రాఘవన్న సహకారంతో గత 8,సంవత్సరాలుగా గ్రీన్ ఇండియా సంస్థలో కోట్ల మొక్కలు నాటి భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని సంతోష్ కుమార్ కలలు కన్నా కాలుష్యనివారణ చేపట్టి పచ్చని వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని అందులో మా వంతుగా మొక్కలు నటిస్తూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో నాకు ఇంత మంచి అవకాశం కల్పించిన సంతన్నకు రాఘవన్నకు ప్రత్యేకమైన ధన్యవాదాలు .

## కల్వకుంట శ్రీ వేంకటేశ్వర స్వామి, దేవాలయం లో అంగ రంగవైభవంగా గోధ కళ్యాణం..

మేకర్తి దిన పత్రిక జనవరి 14 మెదక్ జిల్లా నిజాంపేట మండలం. రాము.



మెదక్ జిల్లా నిజాంపెట్ మండలంలోని కల్వకుంట గ్రామం లో శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం లో గోధ కల్యాణం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అందె కొండల్ రెడ్డి , దంపతులు, మరియుఅధిక సంఖ్యలోభక్తులు, గ్రామ పెద్దలు చంద్రారెడ్డి, నారాయణ సర్ విశ్వనాథం జీడి మహేందర్ గౌడ్, పందిరి రవి , రామస్వామి , ప్రవీణ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కె. వెంకటాపూర్ లో సంక్రాంతి సంబరాలు. సంక్షేమ పథకాల ను వినూత్నంగా ముగ్గులు వేసి అలరించారు.

మేకార్తి దినపత్రిక జనవరి 14.మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం రిపోర్టర్ రాము.



నిజాంపేట మండల వ్యాప్తంగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని భోగి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ మేరకు వెంకటాపూర్ (కె)గ్రామంలో భూ అసైన్డ్ భూ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైండ్ల నందు కుటుంబ సభ్యులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట చంద్రశేఖర రావు చేసినటువంటి సంక్షేమ పథకాలను వినూత్నంగా ముగ్గులు వేసి అలరించారు. తెలంగాణలో చేసిన సంక్షేమ అభివృద్ధి కెసిఆర్ తోనే సాధ్యమవుతుందన్నారు.

## పద్మశాలి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.

- ఎన్నికలలో గెలిచిన వారికి సన్మానం.

మేకార్తి దినపత్రిక జనవరి 14
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్ధిపేట జిల్లా పద్మశాలి సమాజము అధ్యక్షులు కస్తూరి సతీష్ ఆదేశాను సారం చేర్యాల పట్టణ కేంద్రములోని మార్కండేయ హనుమాన్ దేవాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆడెపు చంద్రయ్య, జిల్లా కార్యదర్శి దూడము వెంకటేశము, జిల్లా సభ్యులు నాగుల వెంకటేశము ఆధ్వర్యంలో జిల్లా పద్మశాలి నూతన క్యాలెండరును సభ్యుల అందరి సమక్షంలో ఆవిష్కరించడమైనది. సమాజములోని పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవిధంగా పని చేస్తామని అందరికి అందుబాటులో ఉంటామని తెలిపినారు. మరియు కొత్తగా గ్రామ ఉపసర్పంచ్లుగా ఎన్నికైన గురుజకుంట ఉప సర్పంచ్ మలిపెద్ది మురళి, మరియు చుంచన కోట ఉప సర్పంచ్ వట్టిపల్లి ఆగయ్య, ను ఘనంగా సన్మానించడమైనది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్, పద్మశాలి యువజన సంఘము సంఘము అధ్యక్షులు ఆడెపు మహేష్, కార్యదర్శి గౌనె శివకుమార్, కోశాధికారి ఆడెపు మహేష్, కో ఆర్డినేటర్ నాగుల ఏశ్వంత్, ఇప్పకాయల మల్లేషమ్, ఆడెపు పవన్, తాటి శ్రీనివాస్, థౌట రవీందర్, సిరుముల్లా పర్వతం, కూడిక్యాల నరేష్, కుడిక్యాల మోహన్, బొడ్డు సంతోష్, బింగి శ్రీనివాస్, కొంగరి శ్రీధర్, దాదాపు 150 పద్మశాలి కుల భాందవులు పాల్గొన్నారు. మరియి సుంచన కోట ముస్త్యాల పద్మశాలి సంగం సభ్యులు పాల్గొన్నారు.

## నర్సాయపల్లి గర్వించదగ్గ బిడ్డ

- పీడియాట్రిక్స్‌లో డాక్టరేట్ సాధించిన డాక్టర్ తలారి సుధాకర్....



మేకార్తి దినపత్రిక జనవరి 14
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

పట్టుదల ఉంటే ఆకాశమే హద్దు అని నిరూపించారు మన గ్రామ ముద్దుబిడ్డ డాక్టర్ తలారి సుధాకర్ పేదరికాన్ని జయించి, కష్టాలను ఓర్చి, వైద్య రంగంలో అత్యున్నతమైన పీడియాట్రిక్స్ (పిల్లల వైద్యం) విభాగంలో ఎండి (వీణ) పూర్తి చేయడం మన నర్సాయపల్లి గ్రామానికి, ముఖ్యంగా మన అంబేద్కర్ యూత్ అసోసియేషన్‌కు గర్వకారణం.ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చి, క్రమశిక్షణతో చదువుకుని నేడు డాక్టరుగా ఎదిగిన సుధాకర్ ప్రయాణం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలైన... "చదువుకో సమీకరించుకో, పోరాడు" అనే మాటలను నిజం చేస్తూ, విద్యా రంగంలో ఆయన సాధించిన ఈ విజయం అభినందనీయం.

తమ గ్రామం నుండి ఒక గొప్ప వైద్యుడు రావడం పట్ల అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ ని కలిసి అసోసియేషన్ తరఫున ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఇరాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు రక్తపాతంగా మారాయి 2 వేల మంది మృతి

మేకార్తి దిన పత్రిక,జనవరి



ఇరాన్‌లో ఖమేనీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ప్రజా నిరసనలు తీవ్ర హింసాత్మక రూపం దాల్చాయి. ఈ ఆందోళనలలో ఇప్పటివరకు సుమారు 2,000 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఇరాన్ అధికారులు వెల్లడించారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అవినీతి, జీవన వ్యయాల పెరుగుదల వంటి సమస్యలపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి ఈ నిరసనలకు ప్రధాన కారణాలుగా పేర్కొనబడుతున్నాయి. దేశవ్యాప్తంగా వివిధ నగరాలు, పట్టణాల్లో ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. అయితే, ఈ నిరసనలు క్రమంగా హింసాత్మకంగా మారడంతో భద్రతా బలగాలు కఠిన చర్యలకు దిగాయి. ఈ క్రమంలో జరిగిన కాల్పులు, ఘర్షణల్లో భారీగా ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం.ఇరాన్ ప్రభుత్వం మాత్రం ఈ నిరసనలను "ఉగ్రవాద చర్యలు" గా అభివర్ణించింది. దేశ భద్రతకు ముప్పుగా మారిన ఈ ఆందోళనలను అణచివేసేందుకు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. నిరసనలు ఇలాగే కొనసాగితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు హెచ్చరించాయి. ఇరాన్‌లో నెలకొన్న ఈ పరిస్థితిపై అంతర్జాతీయంగా కూడా ఆందోళన వ్యక్తమవుతోంది. మానవ హక్కుల సంఘాలు, పలు దేశాలు ఇరు పక్షాలు సంయమనం పాటించాలని, హింసను తక్షణమే నిలిపివేయాలని కోరుతున్నాయి.

## వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేత

మేకార్తి దినపత్రిక జనవరి 14
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాలలో జరిగిన యూత్ కాంగ్రెస్ జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరియు సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తూముకుంట ఆంక్ష రెడ్డి చేతుల మీదుగా బహుమతులను పంపిణీ చేశారు. గజ్వేల్ టీం 1లివ బహుమతిని సిద్దిపేట టీం లి2 వ బహుమతిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమురెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నరసింహారెడ్డి పిఎసిఎస్ మాజీ చైర్మన్ మెరుగు కృష్ణ, మాజీ మార్కెట్ చైర్మన్ పూర్మ ఆగం రెడ్డి, పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, మండల అధ్యక్షులు కొమ్ము రవి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం పట్టణ మహిళా అధ్యక్షురాలు వంగ జయప్రద ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బందిగ రాకేష్ కృష్ణ సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్,జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి అందె నాని , అసెంబ్లీ సెక్రటరీ అల్లం రవి మండల అధ్యక్షులు భూమని బాలరాజు , వినీత్ , మల్లేశం, జహెూరుద్దీన్, రమేష్,సర్పంచ్ లు రమేష్, కొమురయ్య ,యాదగిరి కాంగ్రెస్ ,మండల యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులకి,మార్కెట్ చైర్మన్ , పిఎసిఎస్ చైర్మన్,దేవస్థాన చైర్మన్ ,డైరెక్టర్ లు,డైరెక్టర్ ఆత్మ కమిటీ చైర్మన్ నూతన సర్పంచులు మహిళా కాంగ్రెస్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక వర్గ కుటుంబానికి 2,00,000 గాజ (రెండు లక్షల రూపాయల)అందజేత



మేకార్తి దినపత్రిక జనవరి 14
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జనగామ మండలశీ చీటకోడూరు గ్రామానికి చెందిన దాసరి. మంజుల ఎ/శీ మల్లయ్య యాదవ్ కి మోకాలి చికిత్స సర్జరీకి పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం కాగా, ఇట్టి విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుక రాగా, వెంటనే స్పందించి మంత్రి పొన్నం. ప్రభాకర్ గౌడ్ కి తెలియజేయగా వారు స్పందించి గాజ(జవీ=ఖీ) ద్వారా 2,00,000 రూ (రెండు లక్షల రూపాయలు) మంజూరు చేయించారు. ఇట్టి మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ గాజ మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జనగాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడల. సిద్ధయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్ యాదవ్, జనగాం కుర్మ సంఘం కార్యదర్శి జయా మల్లేశ్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శౌకత్ పల్లి గ్రామంలో ఇద్దరు స్నేహితుల ఆద్వర్యం లో టోర్నమెంట్ నిర్వహణ...

మేకార్తి దినపత్రిక పత్రిక జనవరి 14 నిజాంపేట్ రిపోర్టర్ రాము.



మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం శౌకత్ పల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు . ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ఐ రాజేష్ అదర్యం లో ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో మడవత్ రాజు, పర్శరాములు , రవీందర్, సూర మల్లేశం , సంపంగి కనకరాజు ,మహిపాల్ యువకులు పాల్గొన్నారు .

# భగవద్గీత పారాయణం.

మేకార్తి దినపత్రిక జనవరి 14 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జాలపల్లి గ్రామంలో వేణుగోపాలస్వామి గుడి వద్ద భవద్గీత పారాయణం మరియు విష్ణు సహస్రనామాలు సత్సంగమం అన్న ప్రసాదాలు జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి అమ్మపురం, నర్మేట బండనాగారం ఐనాపురం తదితర గ్రామాల భక్తులు మరియు గురువులు రావడం జరిగింది. వారికి మన జాలపల్లి గ్రామ మాజీ సర్పంచి చొప్పరి వరలక్ష్మి సాగర్ శాలువాతో సన్మానించి సంభావన ఇవ్వడంజరిగింది .

## నిరుపేద కుటుంబానికి. ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్. సిద్ది భారతి భూపతి.

మేకార్తి దినపత్రిక జనవరి 14 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



సిద్దిపేట జిల్లా మీరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన వడ్లూరి యాదవ రెడ్డి నిన్న అకాల మరణం చెందడం జరిగింది తన మరణం చాలా బాధాకరం ఇట్టి విషయాన్ని గౌరవనీయులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సిద్ది భారతి భూపతి గౌడ్ గారు మాజీ సర్పంచ్ వారి కుటుంబానికి వారి 6000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

## ముస్తఫానగర్ లో ముగ్గుల పోటీలు సర్పంచ్ పాలకవర్గం ఆధ్వర్యంలో

మేకార్తి దినపత్రిక జనవరి 14 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తా పానగర్ గ్రామంలో ఈరోజు సర్పంచ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బండ సుకన్య దేవయ్య మాట్లాడుతూ మొదటి బహుమతి రాపల్లి మౌనిక రెండో బహుమతి గౌరనేని లావణ్య మూడో బహుమతి దోమకొండ అఖిల వీరికి ఈ బహుమతులను ఈనెల 26 జనవరి నాడుసర్పంచ్ పాలకవర్గం ఆధ్వర్యంలో అందించబడునని సర్పంచ్ సుకన్య తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ శివంది దేవేందర్ వార్డు సభ్యులు అనంత భారతి చెరిపెల్లి సరస్వతి మారబోయిన లావణ్య సీఏ భారతి మరియు కొక్కు దేవేందర్ యాదవ్ మాజీ మండల వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షులు బండ రమేష్ గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు

## దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో ధర్మాజీపేట్ వార్డు లో ముగ్గుల పోటీలు నిర్వహించిన మెరుపుల. సాయికుమార్ గౌడ్.

మేకార్తి దినపత్రిక జనవరి 14 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



దుబ్బాక మున్సిపల్ పరిధి ధర్మాజీపేట వార్డులలో మెరుపుల శ్రీనివాస్ గౌడ్ స్మారకార్థం మెరుపుల సాయి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందిఈ పోటీలలో వార్డుల మహిళలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యకరమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి విజతగా 1.కర్ణాల విద్యాశ్రీ,ప్రవలిక రెండవ బహుమతి విజేతగా లోకాని హారిక,బొల్గాని సారిక 3 వ బహుమతి విజేతలుగా 1.దివిటీ రాణి 2.ఎర్వ లావణ్య 3.ఎటారీ(పప్పుల)సుకన్య,అఖిల ప్రత్యేక చిన్నారి బహుమతి విజేతగా ఎర్వ అవంతిక విజేతలుగా నిలిచారు ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతితులుగా అంబటి బాలేశ్ గౌడ్(బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల,గాజుల భాస్కర్(చేనేత సంఘ నాయకులు),నర్మెట ఏసు రెడ్డి(కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు),వనం రమేష్,వనం అశోక్ ,కారంపూరి రవి,పీటీ దేవరాజు,లోకాని బాబు,గజాభింకర్ సాయి కృష్ణ,సుతారి సందీప్,కరాటే శ్రీకాంత్,దుబ్బాక ఎల్లం,పులవేని స్వామి,కుటుబ సభ్యులు మరియు తదితరులు పాల్గొనడం జరిగిందొ కార్యకమ్మాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలౌ.

## సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నాగం పేటలో


మేకార్తి దినపత్రిక జనవరి 14 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగం పేట గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామంలో సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మనందరికీ పెద్ద పండుగని సర్పంచ్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు

## శబరిమలలో మకర జ్యోతి దర్శనం పులకించిన అయ్యప్ప భక్తులు

మేకప్ దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జ్ తాళ్ల రవీందర్ రెడ్డి



శబరిమలలో ఈరోజు సాయంత్రం సమయంలో మకర జ్యోతి దర్శనం అద్భుతంగా కనిపించింది మకర జ్యోతిని చూసిన భక్తులు ఆనంద పరవశాలతో స్వామియే శరణమయ్యప్ప అంటూ దర్శనం చేసుకున్నారు మండల దీక్షలు పూర్తిచేసుకుని జ్యోతి దర్శనం చేసుకోవడం చాలా అద్భుతమైన సన్నివేశం నియమాల మాలతో ఉదయం సాయంత్రం చన్నీటి స్నానంతో పూజలు చేసి అయ్యప్ప దర్శనార్థం శబరిమలకు వెళ్లి పంబల స్నానమాడి సన్నిధానం చేరి ఆ భగవంతుని యొక్క దర్శనం చేసుకుంటే సకల కష్టాలు పోయి ప్రజలంతా సుఖశాంతులతో ఉంటారని భక్తుల యొక్క ప్రగాఢ నమ్మకం స్వామియే శరణమయ్యప్ప

# గోదాదేవి కల్యాణం

.

ఆలయ చైర్మన్ పాపారావు పద్మ ఆధ్వర్యంలో

మేకార్తి దినపత్రిక జనవరి 14 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండలం లోని లింగన్నపేట గ్రామంలో శివ కేశవ ఆలయంలో బుధవారం రోజు ఆలయ చైర్మన్ పాపారావు పద్మ పాలకవర్గం ఆధ్వర్యంలో వేద పండితులతోని గోదాదేవి రంగనాథ కళ్యాణ మహెూత్సవానికి గ్రామ సర్పంచ్ పిట్ల ఎల్లయ్య ఉపసర్పంచ్ వార్డుసభ్యులు మహిళలు కళ్యాణానికి పాల్గొని గోదాదేవి రంగనాథ కళ్యాణం వేద పండితులతో కన్నుల పండగ నిర్వహించారు, కళ్యాణ మహెూత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మంగళ హారతులతో స్వామివారికి ఓడి బియ్యం తీసుకొచ్చి కట్న కానుకలు స్వామివారికి సమర్పించారు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు గోదాదేవి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మిత్రులకు శ్రేబిలాషులకు సంక్రాంతి. బోగి పండుగ శుభాకాంక్షలు.

## కొత్త ఆరంభాలకు ఇది సరైన సమయం. ప్రజలందరికీ ఆశ నింపేలా భోగి పండుగ ఉండాలి



భోగి మంటలతో పీడలన్నీ మటుమాయం... ప్రపంచం కావాలి శాంతి సౌఖ్యాల మయంలిగత ఏడాది కష్టాలు భోగిమంటల్లో బూడిద కావాలి, కొత్త క్రాంతి ఇంటింటా వెలుగులు నింపాలనిఆశిస్తూ..మామిడి తోరణాలతో ముత్యాల ముగ్గులతో కళకళలాడే వాకిళ్ళతో మీ ఇల్లు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ...ఈ భోగి పండుగ సకల భోగ భాగ్యాలను సుఖ సంతోషాలను అందించి, మీ జీవితాలలో కొత్త వెలుగులు నింపి.. కష్టాలు, బాధలు భోగి మంటలతో పోవాలి.కొత్త ఆనందాలు, సంతోషాలు వెల్లివిరియాలని కోరుకుంటున్నాం మీకు మీ కుటుంబ సభ్యులకు భోగి శుభాకాంక్షలులి

.మీ . కొత్త నాగరాజుగౌడ్ చౌదర్ పల్లీ. గ్రామం.

## మల్కాజ్గిరి వసంతపురి కాలనీ లో ఘనంగా సంక్రాతి ముగ్గుల పోటీలు:

మేకార్తి దినపత్రిక జనవరి 14



ఈ రోజు వసంతాపురి కాలనీ వాసులు మరియు లైన్స్ క్లబ్ సభ్యులు రాజేంద్ర ప్రసాద్, గంగాధర్, శ్రీ హరి గోపాల్ యాదవ్, యాదగిరి రెడ్డి, శ్రీ మోహన్ రెడ్డి, శ్రీ మోరే, సుంకరి యాదగిరి గారు, కొండల్ ల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించటం ఈ కార్యక్రమనికి మాజీ కార్పొరేటర్ శ్రీ ఏ. కే. మురుగేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో లిబీ ఆర్ స్ సీనియర్ నాయకులు వై. ఉమాపతి, సందిగారి నర్సింగ్ రావు, ఇప్పల వెంకటేష్ వై. సంతోష్, లక్ష్మీ ఆనంద్, వర లక్ష్మీ, కాలనీ మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన సర్పంచ్ ను పరామర్శించిన : సర్పంచ్ మడకం కుమారిఆంధ్రయ్య



మేకార్తి దినపత్రిక జనవరి 14

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామ సర్పంచ్ కొవ్వాసి రాజు ఇటీవల కాలంలో ట్రాక్టర్ యాక్సిడెంట్ జరిగింది. కాలు ఆపరేషన్ చేయించుకొని హాస్పిటల్ నుంచి ఇంటికి రావడం జరిగింది. హాస్పిటల్ ఇంటికి వచ్చిన తెలుసుకున్న నారాయణపురం సర్పంచ్ మడకం కుమారి ఆంధ్రయ్య వారి స్వగ్రామమైన దబ్బతోగు గ్రామానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు పండ్లు ఇచ్చి ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పరిటాల సందీప్ కుమార్, మడకం వీర్రాజు, సవరం సుబ్బారావు, పెద్దపూడి సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలకు అవగాహన సదస్సు నిర్వహించిన : ఎస్సై యయాతి రాజు

న్యాయం న్యూస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు గాను ప్రారంభించిన అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ మన కుటుంబాలకు ఒక పియోమైజ్ లోభాగంగా అశ్వారావుపేట పోలీసుల ఆధ్వర్యంలో ఊట్లపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాద నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై యయాతి రాజు మాట్లాడుతూ హెల్మెట్, సీటు బెల్టు ప్రాముఖ్యత, మద్యం సేవించి డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే అనర్థాలను గతంలో ఈ ప్రాంతంలో జరిగిన సంఘటనను ఉదహరిస్తూ వివరించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా గ్రామస్తులను కోరారు. ఆ తర్వాత గ్రామస్తులందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞను చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు భోగి సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు..

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వల్లెపు మాధవరావు..

మేకార్తి దినపత్రిక జనవరి 14



ప్రజలకు, మిత్రులకు, శ్రేయాభిలాషులకు మరియు ? బంధుమిత్రులు, కుటుంబ సభ్యులతో కలిసి మీరు ఆనందోత్సాహల మధ్య భోగి పండగను జరుపుకోవాలాని మనసారా కోరుకుంటూ భోగి పండుగ ?శుభాకాంక్షలు? తెలియజేసిన మాధవరావు.ఈ సందర్భంగా వల్లెపు మాధవరావు మాట్లాడుతూ భోగి నాడు తెల్లవారుజామునే లేచి భోగిమంటలు వేయడం ఆనవాయితీ అని ఆవు పేడతో తయారైన పిడకలు, మామిడి, రావి, మేడి చెట్ల అవశేషాలు, తాటాకులు లాంటివి భోగి మంటల్లో వేస్తారు అని. అంతే కాకుండా ఇంట్లోని పాత వస్తువులను కూడా భోగి మంటల్లో వేస్తుంటారు అని అంటే పనికిరాని చెత్త ఆలోచనలకు స్వస్తి పలికి.. కొత్తమార్గంలోకి పయనించాలని దీని అర్థం అని తెలియజేసారు. దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం ప్రారంభం కానుండటంతో.. కాలంతో వచ్చే మార్పులను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉండాలని బోధించేదే భోగి పండుగ అని, ప్రజలందరు సుఖసంతోషాలతో చక్కటి వాతావరణంలోఆనందయకంగా కుటుంబ సభ్యులతో కలిసి మీరు ఆనందోత్సాహల మధ్య భోగి పండగను జరుపుకోవాలాని మనసారా కోరుకుంటూ మరోసారి మీకు భోగి పండుగ ?శుభాకాంక్షలు? తెలియజేశారు.

# మున్సిపల్ పోరులో .. జోగిపేటలో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందే.!

- తాతల నాటి నుండి నేటి తరం వరకు అంతా ఇప్పటికీ కాంగ్రెస్సే..
- ఇన్నేళ్లు గడిచిన కాంగ్రెస్ ను వదిలి ఏ పార్టీలోకి వెళ్లన చరిత్ర వారిది
- ఈ మున్సిపాలిటీలో ఎందరో సీనియర్లు ఉన్నా.. వారంతా సైలెంటే..
- ఏమి తెలియని కొందరు మాత్రం.. ఓవరాక్షన్..!
- సత్తా ఉన్న అభ్యర్థులకే బీఫామ్ టికెట్ కేటాయించాలి..
- పలు వక్తలు, ప్రజలు కోరుతున్న వైనం





**మేకార్తి దినపత్రిక జనవరి 14**

ఆందోల్ - జోగిపేట మున్సిపల్ ఎన్నికలలో మూడోసారి జరగబోయే మున్సిపల్ సమర పోరులో రెబల్, స్వతంత్ర అభ్యర్థుల పోటీ ఉంటుందనే వాదన గట్టిగానే వినిపిస్తుంది. ఈ పాటికే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ ఎన్నికలను సవాల్ గా తీసుకుంది. అన్ని మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరాలి.. హస్తం పాలన కొనసాగాలనే నినాదంతో పార్టీ అధిష్టానం సీరియస్ ఆదేశాలు ఉన్నాయని చెప్పుకోవచ్చు. కానీ ఆందోల్ ఎమ్మెల్యే, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నియోజకవర్గ కేంద్రమైన ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల బరిలో ఎవరికి వారే.. యమునా తీరే.. అన్న చందంగా వ్యవహరిస్తున్నారని టాక్ జోరుగా వినిపిస్తుంది.! ఈ మున్సిపల్ లో మొత్తంగా 20 వార్డులు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీలో హేమా హేమి సీనియర్ నాయకులు ఉన్నారు. కానీ వారి కన్నా ముందే.."ఊళ్లో పెళ్లికి కుక్కల హడావిడి"అన్నట్లుగా ఆయన గెలుపు కోసం ఎంతో పని చేసాం.. చేస్తాం, ఆయన ఆశీస్సులు మాకే ఉన్నాయంటూ ఎవరికి వారే మురిసిపోతున్న పరిస్థితి నెలకొంది. ఈసారి ఎన్నికల్లో మాత్రం గట్టి పోటీ ఉంటుందని చెప్పుకోవచ్చు. ప్రభుత్వ హామీలు ప్రజల మధ్య ఉండి వారికి సేవలందించిన వారి వైపు ఓటర్ల మొగ్గు ఉంటుందని సమాచారం.! ఏది ఏమైనా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల లో హస్తం హవా జోరుగా కొనసాగింది.. అదే ఊపులో వచ్చేస్తున్న మున్సిపల్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం ఎగరవేస్తారని చెప్పుకోవచ్చు..! కానీ అక్కడే ఒక సమస్య ఉందండోయ్.. ఇన్నేళ్లు పార్టీలో ఉన్నా లేకున్నా ప్రజలకు ప్రభుత్వ పథకాలు హామీలు ప్రజల మధ్యలో ఎలాంటి సమస్యలున్న తీర్చిన వారి వైపే ఓటర్ మహాశయులు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. మరి మంత్రి దామోదర్ రాజనర్సింహ సీనియర్ నాయకులు వైపు మొగ్గు చూపుతారా..! లేదా పలు పార్టీల నుండి వలసలు వచ్చిన వారి వైపు మొగ్గు చూపుతారా..? అనేది ప్రజల్లో గుండెల్లో గట్టిగా నాటుకు పోయిందని చెప్పొచ్చు. మరి మంత్రి గెలిచే సత్తా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులకే పార్టీ టికెట్ ఇవ్వాలని పలువురు నేతలతో పాటు ప్రజలు కోరుతున్నారని చెప్పుకోవచ్చు.

**ఈ మున్సిపాలిటీలో మహిళా ఓటర్లే ఎక్కువ..**

ఈ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులు కాగా.. పురుషులు 7886, మహిళా ఓటర్లు 8564 కాగా.. మొత్తం 16,450 మంది ఓట్లలో మహిళ ఓటర్లే అధికంగా ఉన్నారు. వార్డుల వారిగా పరిశీలించిన మహిళల సంఖ్య ఎక్కువగా ఉందని అధికారులు ధ్రువీకరించారు. గెలుపు, ఓటమి లు ఓటర్ మహాశయులు నిర్ణయించే శక్తి వారికే ఉందని చెప్పవచ్చు.

**ఈ మున్సిపాలిటీలో.. ఎన్నికలు ఓ సవాల్ గా మారింది**

ఆందోల్ - జోగిపేట 2013లో నగర పంచాయతీగా ఏర్పాటు జరిగింది. అనంతరం అప్పట్లో జరిగిన మొదటి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేసింది. కానీ రాష్ట్రంలో కెసిఆర్ సర్కారు కొలువుదిరింది. మొట్టమొదటి మున్సిపల్ చైర్ పర్సన్ గా శంకరంపేట కవిత సురేందర్ గౌడ్ గద్దెనెక్కారు. ఆ తర్వాత 2019లో జరిగిన రెండవసారి ఎన్నికల్లో 20 వార్డుల్లో 13 గులాబీ స్థానాలు గెలిచాయి.. ఒక స్వతంత్ర అభ్యర్థి గా గెలిచిన ఆ కౌన్సిలర్ గులాబీ పార్టీలోకి చేరిపోవడంతో 14 స్థానాలతో చైర్మన్ పీఠం దక్కించుకుంది. త్వరలో మూడోసారి జరగబోతున్న ఎన్నికల్లో ఓటర్లు ఏ పార్టీకి మద్దతు ఇస్తారు అనేది వేచి చూడాల్సిందే.!

**అందరి ఎదురుచూపు రిజర్వేషన్ల వైపే**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఓటర్ల నాడి పసిగట్టేందుకు సిద్ధమవుతున్నాయి. గెలిచే సత్తా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులకే పార్టీ టికెట్ ఇస్తుందని, పార్టీ పరంగా సర్వే చేసిన తర్వాతే టికెట్ల పంపిణీ ఉంటుందని ఆయా పార్టీలు స్పష్టం చేస్తున్నాయి. గుర్తులేకుండా జరిగిన సర్పంచ్ ఎన్నికలు ఇవి కావు..ఈ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేస్తే పార్టీ గుర్తు ఉంటుంది..కాబట్టి ప్రజలు సైతం వారికి నచ్చిన పార్టీ కి ఓటు వేసి గెలుపొంచుకుంటారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం వల్ల కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతారు.అయితే ఈ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో పార్టీ టికెట్ ఆశించే వారిలో ఇద్దరు,ముగ్గురు ఆశిస్తున్నారని చెప్పొచ్చు.బీ- ఫాం లతో జరిగే మున్సిపల్ ఎన్నికలను అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. 25 జనవరి తో మున్సిపల్ ప్రజా ప్రతినిధిల పదవి కాలం ముగిసిపోయింది. ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధమవుతున్న తరుణంలో చైర్మన్, వార్డుల రిజర్వేషన్లు చర్చనీయాంశంగా మారింది.


**బరిలో నేనున్నాంటున్నారు..! మరి ప్రజల మనసులో ఎక్కడ ఉన్నారు..!**

గెలిచేంతవరకు వార్డు ప్రజలే దేవుళ్ళు.. గెలిచిన అనంతరం కనీసం వార్డు వైపు ముఖం చూపించని నాయకుల పై ప్రజల నుండి తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. గత ఐదేళ్లుగా గుర్తుకురాని వార్డు ప్రజలు ఇప్పుడే ఎందుకు గుర్తుకొచ్చారు..! ఎన్నికలకు ముందు ఒకలా.. గెలిచిన తర్వాత మరొకలా.. వ్యవహరిస్తున్న వారి శైలిపై ప్రజల్లో అసంతృప్తి బలంగా ఉందని చెప్పవచ్చు. ఈసారి స్థానికంగా ప్రజల మధ్య ఉండి వార్డు ప్రజల బాగోగులు చూసుకునే వారికే మా ఓట్లు అంటున్న మున్సిపల్ ఓటర్ మహాశయులు.!

# నా వార్డ్ ప్రజల ఆశీర్వాదంతో మీ ముందుకు వస్తున్న నా జీవితం ప్రజాసేవకు అంకితం

- చిన్నతనం నుండి ప్రజలకు సేవ చేయాలనే తపన
- మధ్యతరగతి కుటుంబం ఎన్నో కష్టాలు వాటన్నింటినీ దాటి.. నేడు
- బిఆర్ఎస్ పార్టీ జోగిపేట పట్టణ యువ నాయకులు జిన్నా విజయ్ కుమార్







చిన్న వయసులోనే తన తండ్రిని కోల్పోయి ఆ కన్నీళ్లను దిగమింగుకొని జిన్నా విజయ్ కుమార్, రాఘవేంద్రలు, తల్లికి ధైర్యాన్ని ఇస్తూ చిరు వ్యాపారంతో మొదలై అన్నదమ్ములు ఇద్దరు కష్టాన్ని నమ్ముకుని అంచలంచలుగా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకున్నారు. జిన్నా విజయ్ కుమార్ కు చిన్నతనం నుండి రాజకీయంలోకి రావాలని ఉన్న ఆర్థిక పరిస్థితుల కారణంగా రాలేకపోయినా.! ఆయన మనసులో మాత్రం ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన బలంగా నాటుకుపోయింది. అన్నదమ్ములిద్దరూ రామలక్ష్మణులు లాగా ఒకరికొకరు తోడు నీడలా ఉంటూ అమ్మకు విలువను ధైర్యాన్ని ఇస్తూ, అమ్మ చెప్పిన మాట మన ఇంటికి ఎవరైనా ఏ ఆపదతో ఏ బాధతో వచ్చినా ఏ ఆడబిడ్డకు అయినా మన వంతు సహాయాన్ని చేయాలని చెప్పిన తన తల్లి మాటలు విజయ్ మనసులో బలంగా నాటుకు పోయాయి.

**చిన్ననాటి నా కల రాజకీయం**

2023 వ సంవత్సరంలో జిన్నా విజయ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీలో అప్పటి ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో 100 మంది యువకులతో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన మొదటి నుంచి తన మూడవ వార్డులోని ప్రజలతో మమేకమై వారికి ఏ ఆపద వచ్చినా నేనున్నా అంటూ అక్కాచెల్లెళ్లకు తమ్ముడిగా ఉంటూ ప్రతి పండుగను వారితో జరుపుకున్నారు. మూడవ వార్డులో విజయ్ కుమార్ చేసే సేవా కార్యక్రమాలు కానీ పండుగలు గాని చూసి ఇతర వార్డుల ప్రజలు తమకు ఇలాంటి నాయకుడు ఉంటే బాగుండు అని కోరారని చెప్పవచ్చు.

**నా వార్డు ప్రజలే నా బలం బలగం..**

తను ఏ సేవా కార్యక్రమం చేసిన పార్టీ సీనియర్ నాయకులతో కలుపుగోలుగా ఉంటూ, అందరితో చర్చించి ప్రతి సేవా కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి ప్రజలలో పార్టీ మనగడం కాపాడుతూ వస్తున్నారు.

**ప్రజల దీవెనలు ఉంటే.. ప్రజల సేవకు మున్సిపల్ బరిలో ఉంటా.!**

గత మూడు సంవత్సరాలుగా మూడవ వార్డులోని ప్రజలకు జిన్నా విజయ్ కుమార్ చేస్తున్న సేవలకు వార్డులోని ప్రజలందరూ రాబోయే మున్సిపల్ ఎన్నికలలో విజయ వైపే మొగ్గు చూపుతున్నారు. ఎందుకంటే ఈ మధ్యకాలంలో సనాతన ధర్మంపై జరుగుతున్న వ్యతిరేక దాడులకు దీటుగా ఏ హిందూ పండుగ వచ్చినా వార్డులోని మహిళలందరితో గొప్పగా నిర్వహించడం జరిగింది. వార్డులోని యువకులు సైతం ఏ ఆపద వచ్చినా విజయ్ అన్న ఉన్నాడని ఒక ధీమా.. ఎందుకనగా ప్రస్తుతం యువత మత్తుకు బానిసలై వెళ్తుంటే మూడవ వార్డులోని యువకులను మత్తు, చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా వారికి నిత్యం క్రీడలకు సంబంధించిన పోటీలు నిర్వహించి వారిలో ధైర్యసహసాలు నింపుతూ తోడుగా నిలిచాడు. ఇన్ని సేవా కార్యక్రమాలు చేసిన జిన్నా విజయ్ కుమార్ కు మూడో వార్డులోని ప్రజల మద్దతు ఉందని అర్థమవుతుంది. కానీ పార్టీ విజయ్ చేసిన సేవలు గుర్తించి ఈ మున్సిపల్ ఎన్నికలలో ఏ విధంగా ఉపయోగించుకుంటుందో చూడాలి.

# వైకుంఠ పురం లో ధనుర్మసా వేడుకలు

**మేకార్తి దినపత్రిక జనవరి 14**



ధనురమాస సందర్భంగా సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వైకుంఠపురంలో గోదాదేవి అమ్మవారికి మంగళవారం ప్రతేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు దేవాలయ ప్రధాన అర్చకులు వరదచారయిలు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి అనంతరం ఆలయ పురావీధులు మీదుగా అమ్మవారి పల్లకి సేవ జరిగింది. భక్తులు జై శ్రీమన్నారాయణ అంటూ నామస్మరణ చేశారు.

# నాయి బ్రాహ్మణుల సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

**మేకార్తి దినపత్రిక జనవరి 14**



పుల్కల్లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ కృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ సతీశ్ కుమార్, ఏఎస్ఐ వెంకటేశం హాజరై క్యాలెండర్ను విడుదల చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారాం, మండల అధ్యక్షుడు హరీశ్ కుమార్ మాట్లాడుతూ.. కుల బాంధవుల ఐక్యత కోసం ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు

# నమస్తే ఇందూర్ తెలుగు దీనపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన పుల్కల్ ఎస్ ఐ విశ్వజన్

**మేకార్తి దినపత్రిక జనవరి 14**



సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం లో మంగళ వారం రోజున పుల్కల్ సబ్ ఇన్స్పెక్టర్ విశ్వశీజన్ చేతుల మీదుగా నమస్తే ఇందూర్ దినపత్రిక క్యాలెండర్ను . పుల్కల్.ఎస్సై విశ్వజన్ మరియు ఏ ఎస్ ఐ వెంకటేశం మరియు పోలీస్ సిబ్బంది ఆవిష్కరించారు .సంగారెడ్డి జిల్లా నమస్తే ఇందూర్ జిల్లా స్టాపర్. కంకోల్ యాదయ్య, మరియు అందోల్ నియోజకవర్గ నమస్తే ఇందుర్ ప్రతినిధి పర్వేగారి సత్యనారాయణ, వివిధ మండలాల నమస్తే ఇందూర్ రిపోర్టర్ లు ఓన్నపురం కిట్టు నమస్తే ఇందూర్ పుల్కల్ మండల్ రిపోర్టర్, శ్రీరామ్ కోటి నర్సింలు చౌటకూర్ మండల్ నమస్తే ఇందూర్ రిపోర్టర్. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మిన్పూర్.రాజు, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పిచర్యగడి తండా వద్ద గుర్తు తెలియని వ్యక్తుల దుశ్చర్య రైతు కంది పంట, డ్రిప్ సెట్ దగ్ధం.. రూ. 2 లక్షల నష్టం.

**మేకార్తి దినపత్రిక జనవరి 14**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం పిచర్యగడి గ్రామంలో ఘోర కలికలం రేగింది. గ్రామానికి చెందిన రైతు తుమ్మల పల్లి గోపాల్‌కు చెందిన పంట పొలానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. ఈ ఘటనలో చేతికి వచ్చిన పంటతో పాటు సాగు నీటి పరికరాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి.రైతు గోపాల్‌కు పిచర్యగడి తండా వద్ద ఉన్న పొలంలో కంది పంట సాగు చేశారు. పంట కోతకు సిద్ధంగా ఉన్న తరుణంలో, మంగళ వారం మధ్యానం గుర్తు తెలియని దుండగులు కావాలనే పంటకు నిప్పు పెట్టారు. మంటలు వేగంగా వ్యాపించడంతో కంది పంట మొత్తం కాలి బూడిదయ్యింది.

పంటతో పాటు పొలంలో ఉన్న,డ్రిప్ ఇరిగేషన్ పైపులు, మొత్తం పైప్‌లైన్ కాలిపోయాయి.మంటల వేడికి మోటార్ పైపు కాలిపోవడంతో, మోటార్ బావిలో పడిపోయింది.

**భారీ నష్టం - కన్నీరుమున్నీరవుతున్న రైతు:**

ఈ అగ్ని ప్రమాదంలో రైతుకు సుమారు 2 లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లింది. ఏడాది కాలంగా కష్టపడి పండించిన పంట, వేల రూపాయల పెట్టుబడితో అమర్చుకున్న డ్రిప్ సెట్ కళ్లముందే బూడిద కావడంతో రైతు గోపాల్ తీవ్ర మనస్తాపానికి గురై కృంగిపోతున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమను ఈ ఘటన కోలుకోలేని దెబ్బ తీసిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వానికి, అధికారులకు విన్నపం:**

"సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డాను, అధికారులు నన్ను ఆదుకోవాలి" అని రైతు గోపాల్ కన్నీళ్లతో వేడుకుంటున్నారు. సంబంధిత వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ అధికారులు వెంటనే పిచర్యగడి తండా వద్ద ఉన్న పొలాన్ని సందర్శించి, జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించాలని గ్రామస్థులు మరియు బాధితుడు కోరుతున్నారు.అంతేకాకుండా, ఈ దుశ్చర్యకు పాల్పడిన నిందితులను గుర్తించి పోలీసులు కఠినంగా శిక్షించాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# కాళోజి కళాక్షేత్రంలో నూతనంగా నిర్మిస్తున్న పనులను పరిశీలించిన ఇనగాల



**మేకార్తి దినపత్రిక జనవరి 14**

హన్మకొండ లోని కాళోజి కళాక్షేత్రంలో నూతనంగా నిర్మిస్తున్న కూడా ఆఫీస్ పనులను పరిశీలించిన వరంగల్ కూడా చైర్మన్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది.ములుగు జిల్లా మేడారం గ్రామం లో ఈ నెల 28,29,30 రోజులలో జరిగే సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఆహ్వాన పత్రికను వరంగల్ కూడా చైర్మన్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కి అందించి, జాతరకు రావలసిందిగా కోరిన ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పైడాకుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేటలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**మేకార్తి దినపత్రిక జనవరి 14**

మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం సర్పంచ్ దారం ఆది రెడ్డి. మార్కెట్ కమిటీ చెర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్. ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెబర్స్. ప్రజా ప్రతినిధులు. మహిళా సంఘ వివో లు. తదితరులు పాల్గొన్నారు





## ప్రీమియర్ క్రికెట్ లీగ్ టోర్నమెంటును ఘనంగా ప్రారంభించిన అల్లాదుర్గ్ మండల అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి

**మేకార్తి దినపత్రిక జనవరి 14**



అల్లాదుర్గ్ మండల పరిధిలోని గడి పెద్దపూర్ గ్రామములో యువత క్రీడల్లో రాణించి అద్భుతమైన ప్రతిభను చూపిస్తే గ్రామానికి మంచి గుర్తింపు లభిస్తుందని అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి అన్నారు పెద్దాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను కొప్పుల శేషారెడ్డి ఘనంగా ప్రారంభించారు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలిపి టాస్ వేసి తొలి మ్యచిని ప్రారంభించారు అనంతరం బ్యాట్ చేత పట్టి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు ఈ సందర్భంగా శేషారెడ్డి యువతను ఉద్దేశించి మాట్లాడరు క్రీడలు మానసిక ఉల్లాసంతొ పాటు శారీరకధృఢతవని క్రమశిక్షణనీ పెంచుతాయని పేర్కొన్నారు గెలుపు ఓటముల కంటే క్రీడ స్ఫూర్తితో ఆడటం ముఖ్యమని యువతకు సూచించారు గ్రామంలో ప్రతిభవంతులైన క్రీడ కారులను గుర్తించి భవిష్యత్తులో వారికి తగినంత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ హరికృష్ణ , మాజీ ఎంపీటీసీ విట్టల్ రెడ్డి, మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు అభిలాష్ రెడ్డి, అల్లాదుర్గ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, వార్డు మెంబర్ సత్యనారాయణ, ఆర్గనైజేషన్ ఆజాం, మోహన్, వెంకట్, మల్లేశం, డోల్లారి రాజు గౌడ్, ఉప సర్పంచ్ శ్రీశైలం, వార్డ్ మెంబర్ కిష్టయ్య, రోషన్, నాభి, క్రీడాకారులు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## హాజరు ఆధారంగానే జీతాలు: కలెక్టర్

**మేకార్తి దినపత్రిక జనవరి 14**



సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది హాజరు కోసం ఫేస్ రికగ్నిషన్ (ముఖ గుర్తింపు) విధానాన్ని అమలు చేయాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం వైద్యశాఖపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ.. హాజరు ఆధారంగానే జీతాల చెల్లింపులు జరగాలని స్పష్టం చేశారు. వైద్యులు సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

## గుండెపోటుతో మాజీ సర్పంచ్ కన్నుమూత.

**మేకార్తి దినపత్రిక జనవరి 14**



చక్రియాల మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం ఉమ్మడి పుల్కల్ మండలం అధ్యక్షుడు బక్కారెడ్డి కిష్టారెడ్డి గుండెపోటుతో కన్నుమూశారు. సోమవారం సంగారెడ్డిలోని తన నివాసంలో రాత్రి భోజనం చేస్తుండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుప్పకూలారు. చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించారని డాక్టర్లు ధ్రువీకరించారు. ఆయనకు భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

## భక్తి-సేవల సమ్మేళనం:

**మరియాపురం లూర్దు మాత ఆలయ కళావేదికకు అల్లం బాలకిషోర్ రెడ్డి చేయూత**


**మేకార్తి దినపత్రిక జనవరి 14**



గ్రామాభివృద్ధి మాటల్లో కాదూ చేతల్లోనే సాధ్యమని మరోసారి నిరూపించారు ప్రముఖ సామాజికవేత్త, కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి. మరియాపురం లూర్దు మాత దేవాలయ ప్రాంగణంలో నిర్మించనున్న కళావేదిక (స్టేజ్) నిర్మాణానికి రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తానని ఆయన ప్రకటించారు. ఈ నిర్ణయంతో గ్రామస్తుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. దేవాలయ అభివృద్ధిలో భాగంగా గతంలో ఆయన సహకారంతో ఆలయం ముందు సి.సి. రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో భక్తులకు మరింత సౌకర్యం కలిగిందని స్థానికులు తెలిపారు. ఈ సేవలను గుర్తించిన ఆలయ పెద్దలు, కమిటీ సభ్యులు బాలకిషోర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తుమ్మా జ్ఞాన రెడ్డి, తుమ్మా ఇన్నారెడ్డి, తిరుమల్ రెడ్డి, శ్యామల మర్రెడ్డిలు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. భక్తి కార్యక్రమాలు, సాంస్కృతిక వేడుకలకు కేంద్రబిందువుగా నిలవనున్న కళావేదిక నిర్మాణానికి అందించిన ఈ చేయూత గ్రామానికి చిరస్థాయిగా నిలుస్తుందని ఆలయ కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. ప్రజల అవసరాలను తన అవసరాలుగా భావిస్తూ ముందడుగు వేస్తున్న బాలకిషోర్ రెడ్డి సేవాభావానికి గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపీ రవిచంద్రను సత్కరించిన ట్రాన్స్ కో ఎస్ఈ

**మేకార్తి దినపత్రిక జనవరి 14**



బుర్హాన్ పురంలోని తన క్యాంపు కార్యాలయం లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్రను మంగళవారం ఖమ్మం ట్రాన్స్ కో ఎస్ఈ శ్రీనివాసచారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క స్వయంగా పంపిన సంక్రాతి పండుగ శుభాకాంక్షల లేఖ ను అందజేశారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, వినియోగదారులకు అందిస్తున్న సౌకర్యాలను ఆ లేఖ లో వివరించారు. అనంతరం ఎస్ఈ తన సిబ్బంది తో కలిసి ఎంపీ రవిచంద్ర ను షాలువాతో సత్కరించి, మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఏడీఈ నాగార్జున, ఏఈ రవికుమార్ పాల్గొన్నారు.

## బహిరందిబ్బ గ్రామంలో సర్పంచ్ వీరన్న ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ముఖ్యఅతిథిగా హాజరైన వట్టుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి

**మేకార్తి దినపత్రిక జనవరి 14 రిపోర్టర్ నాగరాజు**



అల్లాదుర్గ్ మండల పరిధిలోని బహిరంధిబ్బ గ్రామం లో సర్పంచ్ వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి ముగ్గుల ను తిలకించి , మహిళ సోదరీమణులను అభినదించి, విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన గౌరవ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లక్ష్మి శేషారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సంబురాలలో మహిళ సోదరీమణులు భాగస్వాములు కావడం అభినందనీయం అని, మన సంస్కృతీ సంప్రదాయాలను, సంక్రాంతి పండుగ విశిష్టత ను నేటి తరం వారికి తెలియచేయడం ఈ ముగ్గుల పోటీ ప్రత్యేకత అని ,సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా అభినందనీయమని వ్యవసాయం మార్కెట్ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి తెలియచేసారు. సంక్రాంతి వాతావరణం ముందే వచ్చినట్టు కనిపిస్తుందని, సంక్రాంతి పండుగను పల్లె వాతావరణం ను ప్రతిబింబించేలా ఈ ముగ్గులు ఎంతగానో గొప్పగా వర్ణించారు అని, సంక్రాంతి పర్వదినం ను ప్రతిబింబించేలా చిత్రపటం తో కూడిన వేసిన ముగ్గులు ఎంతగానో ఆకట్టుకున్నాయి అని వాటి ని వేసిన వారిని ప్రత్యేకంగా అభినదించడం జరిగినది. అదేవిధంగా చూడ చక్కని ముగ్గులు వేయడం చాలా గొప్ప విషయం అని, ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించిన బృందాన్ని మరియు మహిళ కమిటీ సభ్యులను వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షురాలు సౌమ్య సురేష్ గౌడ్, సర్పంచ్ వీరన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, విశ్వేశ్వర్, చెన్నప్ప, పాపయ్య, బక్కన్న, అంజయ్య, శ్రీకాంత్, నర్సింలు, స్వరూప, వీరమని, నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మిన్పూర్ గ్రామంలో వాటర్ షెడ్ దగ్గర ట్రాన్స్ఫారం గద్దెను గులగొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు.

**మేకార్తి దినపత్రిక జనవరి 14**

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం మిన్పూర్ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్ఫారం గద్దెను పగలగొట్టారు. వివరాల్లోకి వెళితే372 సర్వే నంబర్ లో ఈసోజిపేట్ బాలయ్య భూమిలో ట్రాన్స్ఫారం గురించిూాజు పర్మిషన్ తీసుకొని రోడ్డుకు 16 మీటర్లు వదిలి ట్రాన్స్ఫారం గద్దెను వారం రోజుల కిందట నిర్మించుకున్నారు. అట్టి గద్దెను మిన్పూర్ గ్రామానికి చెందిన. నక్కల చంద్రయ్య తండ్రి సాయన్న అనే వ్యక్తి ఆ గద్దెను వారం రోజుల నుండి అక్కడ గద్దెను ఉండనీయనని నక్కల చంద్రయ్య. అదే గ్రామానికి చెందిన మల్లేశంతో ఆ ట్రాన్స్ఫారం గద్దెను అక్కడ ఉండనీయ అని అదే గ్రామానికి చెందిన మల్లేశంతో నక్కల చంద్రయ్య చెప్పాడు. ఆదివారం నాడు. మిన్పూర్ గ్రామానికి చెందిన మల్లేశం ఆదివారం నాడు పుల్కల్ గ్రామం కు వేరే పనిమీద వచ్చినాడు. పుల్కల్లో నక్క చంద్రయ్య కలిసి ఆ గద్దెను గులగోడుత అక్కడ పెట్టనీయాని చెప్పాడు. అని మిన్పూర్ గ్రామానికి చెందిన మల్లేశం తెలిపారు. నక్కల చంద్రయ్య నేను కూడా కరెంటు వాళ్లకు మల్ రెడ్డికి చెప్పాను అక్కడ ఉండొద్దని



అని మల్లేశంతో చెప్పాడు అని మల్లేశం తెలిపాడు. మరుసటి రోజు అనగా సోమవారం నాడు అర్ధరాత్రి గుట్టు చప్పుడు కాకుండా నక్కల చంద్రయ్య ట్రాన్స్ఫారం గద్దెను గులగొట్టినట్లు. మిన్పూర్ గ్రామానికి చెందిన ఈసోజిపేట్ బాలయ్య తెలిపారు. ఈరోజు ట్రాన్స్ఫారం గద్దెని గోల కొట్టాడు రేపు ఏ రాత్రులనన్న వచ్చి మా ప్రాణాలు కూడా తీస్తాడు అని నాకు ప్రాణాపాయం ఉందని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసినాను అని గ్రామస్తుల ముంగట నాకు ప్రాణాపాయం ఉందని చెప్పాడు. నక్కల చంద్రయ్య తోని నాకు ప్రాణాపాయం ఉందని పుల్కల్ ఎస్సై కి కంప్లీట్ చేసినా అని బాలయ్య తెలిపారు. మా కుటుంబానికి నక్కల చంద్రయ్యతో ప్రాణాపాయం ఉందని మిన్పూర్ గ్రామస్తుల మధ్యన ఆయన తెలిపారు

## గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలి

**- కరెంట్ వైర్లు, విద్యుత్ స్తంభాల వద్ద జాగ్రత్త**
**- మెదక్ జిల్లా ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు**
**- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు**

**మేకార్తి దినపత్రిక జనవరి 14**



మెదక్ జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో ప్రజలంతా అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు సూచించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ అంటే గాలిపటాల సంబరమని, అయితే ఆనందంతో పాటు భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో కరెంట్ వైర్లు, విద్యుత్ స్తంభాలు, చెట్ల కొమ్మలు, బిల్డింగ్లపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా భవనాల పైకప్పులపై గాలిపటాలు ఎగురవేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, చిన్నపిల్లలను పెద్దల పర్యవేక్షణలోనే గాలిపటాలు ఎగురవేయాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా (నైలాన్ దారం) విక్రయం, వినియోగం ప్రాణాంతకంగా మారుతుందని పేర్కొన్నారు. చైనా మాంజా వల్ల మనుషులకు, పక్షులకు తీవ్ర గాయాలు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో జిల్లాలో చైనా మాంజా విక్రయాలు లేదా వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెట్ల కొమ్మలు లేదా కరెంట్ స్తంభాలకు చిక్కుకున్న గాలిపటాలను తీసేందుకు ప్రయత్నించడం ప్రమాదకరమని, అలాంటి సందర్భాల్లో విద్యుత్ శాఖ లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు జిల్లా ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగను సురక్షితంగా, ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

## జాతీయ సీనియర్ ఖోఖోలో మహారాష్ట్ర, రైల్వేస్ దూకుడు

**- లీగ్ దశలోనే తెలంగాణ మహిళల జట్టు నిష్క్రమణ - నేడు క్వార్టర్ ఫైనల్స్**

**మేకార్తి దినపత్రిక జనవరి 14**

కాజీపేట రైల్వే స్టేడియంలో కొనసాగుతున్న 58వ జాతీయ సీనియర్ ఖోఖో చాంపియన్షిప్లో డిఫెండింగ్ ఛాంపియన్లు మహారాష్ట్ర (మహిళలు), రైల్వేస్ (పురుషులు) జట్లు తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. మంగళవారం జరిగిన లీగ్ మ్యాచ్ల్లో ఇరు జట్లు ఘన విజయాలతో ప్రీ-క్వార్టర్ ఫైనల్స్కు అర్హత సాధించాయి. మహిళల విభాగంలో మహారాష్ట్ర 44--10 తేడాతో ఉత్తరప్రదేశ్ను ఓడించింది. పురుషుల విభాగంలో రైల్వేస్ 39--12తో పుదుచ్చేరిపై గెలిచి తదుపరి దశకు చేరింది.

**మహిళల విభాగం -- ప్రీ క్వార్టర్కు అర్హత:**
కొల్హాపూర్ (23--4) హర్యానా, గుజరాత్ (26--21) కేరళ, కర్ణాటక (27--18) పశ్చిమ బెంగాల్, తమిళనాడు (19--12) ఆంధ్రప్రదేశ్, ఒడిశా (30--18) విదర్భ, ఎయిర్పోర్ట్స్ అథరిటీ ఆఫ్ ఇండియా (25--12) పంజాబ్, ఢిల్లీ (35--16) రాజస్థాన్పై విజయాలు సాధించాయి.

**పురుషుల విభాగం:**
కర్ణాటక 24--19తో ఆతిథ్య తెలంగాణను ఓడించింది. తొలి అర్ధభాగంలో కర్ణాటక 15--9 ఆధిక్యం సాధించింది. కర్ణాటక తరఫున జి. సునిల్ 2.30 టైమింగ్తో పాటు నాలుగు పాయింట్లు సాధించాడు. తెలంగాణలో టి. నిరీక్షణ్ (2.40), జై కుమార్ (1.40), జీ. దినేష్ (50 సెకన్లు) రాణించగా, కెప్టెన్ రాకేష్ చేజింగ్లో నాలుగు పాయింట్లు సాధించాడు. ఇతర లీగ్ మ్యాచ్ల్లో కేరళ (28--23) ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ (27--21) ఛత్తీస్గఢ్, ఆంధ్రప్రదేశ్ (28--25) తమిళనాడు, మహారాష్ట్ర (24--15) ఉత్తరప్రదేశ్, కొల్హాపూర్



(29--22) గుజరాత్, ఒడిశా (25--11) విదర్భపై గెలిచి ప్రీ-క్వార్టర్కు చేరాయి. క్వార్టర్ ఫైనల్స్ బుధవారం ఉదయం ప్రారంభం.

**తెలంగాణ మహిళల పోరాటం ముగిసింది:**
తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో ఆతిథ్య తెలంగాణ మహిళల జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించింది. సమన్వయ లోపం, కీలక దశల్లో రాణించలేకపోవడం జట్టుకు ప్రతికూలంగా మారింది. గ్రూప్--డి లో మూడు మ్యాచ్లు ఆడిన తెలంగాణ ఒక్క విజయం మాత్రమే సాధించింది. పుదుచ్చేరిపై 36--4 స్కోర్తో ఇన్నింగ్స్ తేడాతో గెలిచిన మ్యాచ్లో కె. రుక్మిణి డిఫెండింగ్లో 4.10 టైమింగ్తో రెండు పాయింట్లు సాధించగా, కే. మహేశ్వరి (3.30, 2.50), ఎం. శ్రీలక్ష్మి (3.30) టైమింగ్లు ఇచ్చారు. అయితే రాజస్థాన్తో 20--22, ఢిల్లీతో 14--21 తేడాలతో ఓటములు ఎదుర్కొంది. రాజస్థాన్ మ్యాచ్లో అఖిల రెండు సార్లు 2.30 టైమింగ్, అనూష 8 పాయింట్లు సాధించింది. ఢిల్లీ మ్యాచ్లో అఖిల (2.20), శ్రీలక్ష్మి (2.10) టైమింగ్లు, అనూష రెండు పాయింట్లు సాధించింది. మంగళవారం జరిగిన పలు మ్యాచ్లను భారత ఖోఖో సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఉప్కార్ సింగ్, తెలంగాణ ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, క్రీడల యువజన శాఖ అధికారులు గుగులోతు అశోక్ కుమార్, నడిపెల్లి సుధాకర్ రావు, సీనియర్ కోచ్ యతిరాజ్, వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్ ప్రారంభించారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునికి సన్మానం

**మేకార్తి దినపత్రిక జనవరి 14**



అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునికి సన్మానంనూతనంగా మల్యాల మండలం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా ముత్యంపేటకు చెందిన పూడూరు.గంగస్వామి ఎన్నికైన సందర్భంగా. ముత్యంపేట సర్పంచ్ దారం. ఆదిరెడ్డి , మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని.మల్లేశ్వరి-శ్రీనివాస్, మరియు మ్యక లక్ష్మణ్. తాళ్ల హరినాథ్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అశ్వారావుపేటలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు - ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి

- వందల సంఖ్యలో పాల్గొన్న మహిళలు
- విజేతలకు నగదు బహుమతులు



**మేకార్తి దినపత్రిక జనవరి 14**
అశ్వారావుపేట కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మన సాంప్రదాయాలు సంస్కృతిని చాటిచెప్పేలా మంగళవారం అశ్వారావుపేట శ్రీ శ్రీ కళ్యాణ మండపం గ్రౌండ్‌లో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ సతీమణి రిబ్బన్ కత్తిరించి ముగ్గుల పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ ముగ్గుల పోటీలకు మహిళలు వందల సంఖ్యలో పాల్గొని రంగురంగుల రంగవల్లులతో ప్రాంగణాన్ని కళకళలాడించారు. సంప్రదాయ సంక్రాంతి అంశాలు, గ్రామీణ జీవన చిత్రణ, పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోటీల్లో విజయం సాధించిన మహిళలకు అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సొలేషన్ బహుమతులు అందజేశారు. మహిళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ బహుమతులు అందించడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, సీనియర్ నాయకులు జూపల్లి రమేష్, తుమ్మ రాంబాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ, వేముల ప్రతాప్, మిండ హరి, కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.సంక్రాంతి వంటి పండుగలు మన సంస్కృతి -- పొంగులేటి శ్రీనివాసరెడ్డి :
సంక్రాంతి వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు అందించే మహత్తర అవకాశాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ ముగ్గుల ద్వారా పండుగ ఆత్మను చాటిచెప్పడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.మహిళల ప్రతిభకు ముగ్గుల పోటీలు వేదిక -- జారె ఆదినారాయణ
మహిళల కళాత్మక ప్రతిభకు, సాంప్రదాయాల పరిరక్షణకు ఈ ముగ్గుల పోటీలు చక్కటి వేదికగా నిలిచాయని అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ తెలిపారు. మన పండుగలతో పాటు సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.

# లింగగిరి చెన్నకేశవ స్వామి ఆలయంలో రంగనాథ గోదాదేవి కల్యాణం.

- ప్రత్యేక పూజలతో జాతర ప్రారంభం.
- మేడం రజిత కుమార్ (లింగగిరి గ్రామ సర్పంచ్).

**మేకార్తి దినపత్రిక జనవరి 14**
చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్థానిక లింగగిరి గ్రామంలో శ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర లో భాగంగా లింగగిరి గ్రామ సర్పంచ్ మేడం రజిత కుమార్ ల సమక్షంలో నిర్వహిస్తున్న రంగనాథ స్వామి-- గోదాదేవి, కళ్యాణాన్ని దొడ్డ విజయ్ కుమార్-- కవిత,దొడ్డ సాంబశివుడు -- అన్నపూర్ణ దంపతుల ఆధ్వర్యంలో వేదపండితుల, మంత్రోచ్చారణలతో ఎంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం సర్పంచ్ రజిత కుమార్ మాట్లాడుతూ.ఎంతో చరిత్ర కలిగినటువంటి లింగగిరి చెన్నకేశవ స్వామి ఆలయంలో సాంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందిఅని అలాగే సంక్రాంతి పండుగ పురస్కరించుకొని స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి అని తెలియజేశారు.అనంతరం జాతరలో భాగంగా.14,15,16 తేదీలలో స్వామివారి ప్రత్యేక పూజా, కుంకుమార్చన,జాతర కార్యక్రమాలు ఉంటాయని ఉంటాయని,భక్తుల దర్శనార్థం సకల సౌకర్యాలతో పూర్తి ఏర్పాట్లు చేసామని తెలియజేశారు. కాబట్టి ఎంతో చరిత్ర కలిగిన ఈ ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామినీ దర్శించి మొక్కులు చెల్లించుకోవాలని సర్పంచ్ మేడం రజిత కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఆలే అర్చకులు, గ్రామ పార్టీల అధ్యక్షులు, ముఖ్య నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# పి ఆర్ టి యు తెలంగాణ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా జన్ను రాజమౌళి నియామకం..

*ముఖ్య అతిథిగా హాజరై నియామక పత్రం అందజేసిన*
*రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్*
*ఒక్క డి ఎ కాదు పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఎ బకాయికులను విడుదల చేయాలి..*
*బిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్*

**మేకార్తి దినపత్రిక జనవరి 14**
మంగళవారం మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బోర్డర్ రాంజీ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశానికి పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా ప్రధాన కార్యదర్శిగా జన్ను రాజమౌళి కి నియామక పత్రం అందజేశారు .సమావేశ అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ 2023 జులై డిఏ ఇచ్చారు సంతోషం ,కాని 2024,2025 సం కాను పెండింగ్ లో ఉన్న మిగిలిన నాలుగు డిఏ బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.అనంతరం జన్ను రాజమౌళి లాంటి నాయకులు ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేయాలని,అందుకు రాష్ట్ర నాయకత్వం ఎల్లవేళలా అండదండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయనను అభినందించారు.





అనంతరం జిల్లా నూతన ప్రధాన కార్యదర్శి జాను రాజమౌళి మాట్లాడుతూ.. నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా , ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ గార్లకు సహకరించిన వివిధ మండలాల బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోడ రాంజీ నాయక్, భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్,వరంగల్ అధ్యక్షులు హర్షం సురేష్,హనుమకొండ అధ్యక్షులు కురుమ పున్నం చందర్ లతో వివిధ మండలాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు రికార్డు స్థాయిలో 3 కోట్ల మంది భక్తుల హాజరు అంచనా

- రూ.251 కోట్లతో విస్తృత ఏర్పాట్లు
- సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- కుంభమేళాకు మించి ఘనంగా నిర్వహించాలి:
- మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క

**మేకార్తి దినపత్రిక జనవరి 14**
ఈనెల 28 నుంచి 31 వరకు నిర్వహించనున్న మేడారం సమ్మక్క--సారలమ్మ జాతరకు ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని ఆయన అధికారులకు ఆదేశించారు. డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్‌తో పాటు రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు, ఉన్నతాధికారులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితరులు హాజరయ్యారు. గత 2024 జాతరకు కోటిన్నర మంది భక్తులు హాజరైనట్లు గుర్తు చేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్, ఈసారి రూ.150 కోట్లకుపైగా నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలపై విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సమ్మక్క--సారలక్క జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. భక్తుల సౌకర్యార్థం ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో దిశా సూచిక బోర్డులు, ప్రత్యేక రూట్ మ్యాప్‌లు, అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, జాతర ఏర్పాట్లకు రూ.150 కోట్లు, గద్దెల పునరుద్ధరణకు రూ.101 కోట్లు కలిపి మొత్తం రూ.251 కోట్లను సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేశారని తెలిపారు. ప్రతి భక్తుడికి సాఫీగా దర్శనం లభించేలా శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో శాఖల మధ్య సమన్వయానికి వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. గురు, శుక్రవారాల్లో రోజుకు 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ, జాతరపై సీఎం నిరంతర పర్యవేక్షణ ఉన్నందున పనులు సకాలంలో పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్లు, సమాచార ప్రచారానికి ప్రత్యేక యాప్/క్యూఆర్ కోడ్ రూపొందించాలని సూచించారు. పార్కింగ్ ప్రాంతాల్లో నీరు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏర్పాట్ల పురోగతిని వివరించారు. జాతర కోసం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు ఆవిష్కరించారు.



# గీసుగొండలో కూలీపై దాడి కేసు నమోదు

- నిందితులపై కేసు నమోదు చేసిన పోలీసులు

**మేకార్తి దినపత్రిక జనవరి 14**
గీసుగొండ మండలం పోతురాజుపల్లి గ్రామానికి చెందిన కూలీపై దాడి చేసిన ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు గీసుగొండ పోలీసులు తెలిపారు. బాధితుడు ఎర్ర సుమన్ (27), తండ్రి గణేష్‌గా గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారరౌ జనవరి 11, 2026న పోతురాజుపల్లి గ్రామానికి చెందిన గాదె ఎల్లయ్య మృతి చెందగా, ఆయన అంత్యక్రియల సందర్భంగా బొంద తీసిన విషయంలో బాధితుడు, నిందితుల మధ్య వివాదం తలెత్తింది. ఈ క్రమంలో నిందితులు బాధితుడితో గొడవపడి దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే రోజు రాత్రి బాధితుడు తన ఇంటి వద్ద ఉండగా, నిందితులు అక్కడికి వెళ్లి ఇంటి పక్కనే ఉన్న మోరి వద్దకు తీసుకెళ్లి బూతు మాటలు తిట్టి, చేతులతో పాటు ఇనుప రాడుతో తల, దవడపై కొట్టారని, ఎడమ కన్ను, ఛాతిపై గుద్దులు గుద్ది అక్కడే వదిలి వెళ్లినట్లు ఫిర్యాదులో ఉంది. తెల్లవారుజామున బాధితుడి తండ్రి గణేష్ గుర్తించి 108 అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందాడు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ఠ రహదారి భద్రతా చర్యలు - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**మేకార్తి దినపత్రిక జనవరి 14**
జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పటిష్టమైన రహదారి భద్రతా చర్యలు చేపట్టడం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి రహదారి భద్రతా కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఆయా లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలపై కలెక్టర్ సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద గుర్తించిన అంశాలు, ప్రమాదాలకు కారణాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో విస్తృతంగా చర్చించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని, ఇందుకోసం అన్ని శాఖల మధ్య సమన్వయం తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సమగ్ర ప్రణాళికతో ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.



నేషనల్ హైవే--65లో గుర్తించిన జంక్షన్ల వద్ద సరిపడా లైటింగ్, సూచిక బోర్డులు, స్టడ్స్, బ్లింకర్స్ ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథరిటీ అధికారులకు ఆదేశించారు. పెద్ద చెట్ల వల్ల లైటింగ్ స్పష్టంగా కనిపించని చోట్ల మున్సిపల్ కమిషనర్, డీపీఓ సహకారంతో రహదారికి ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలనిసూచించారు.అదేవిధంగా నేషనల్ హైవే--161పై ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్ వద్ద సూచిక బోర్డులు, స్టడ్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు.రోడ్డు ప్రమాదాల్లో అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు ప్రతిపాదిత ప్రాంతాల్లో ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, 108 అంబులెన్స్ వాహనాలకు అవసరమైన పరికరాల కోసం ప్రతిపాదనలు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. అంబులెన్స్ డ్రైవర్లకు, ఎన్‌హెచ్‌ఏఐ అంబులెన్స్ డ్రైవర్లకు అత్యవసర వైద్య సేవలు, సీపీఆర్‌పై శిక్షణ అందించాలని ఆదేశించారు.సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు తదుపరి సమావేశానికి యాక్షన్ టేకెన్ రిపోర్టుతో హాజరు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, డీఎం అండ్ హెచ్‌ఓ వసంత్ రావు, ఆర్డీవో రాజేందర్, జిల్లా రవాణా అధికారి అరుణ, తదితరులు పాల్గొన్నారు.అనంతరం నిమ్జ్, టీజీఐఐసి, ట్రిపుల్ ఆర్ తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ, రైతులకు మంజూరైన పరిహార అవార్డుల చెల్లింపుల వివరాలు, పెండింగ్ భూసేకరణ ప్రక్రియ పురోగతి ,రైతులకు ఇంకా చెల్లించాల్సిన చెల్లింపులపై కలెక్టర్ సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు -- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**మేకార్తి దినపత్రిక జనవరి 14**
సింగూర్ జలాశయం నుంచి నీటి విడుదల కొనసాగుతున్న నేపథ్యంలో రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.



మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గ్రౌండ్ వాటర్ నివేదికను సమర్పించాలని సూచించారు. ఈ మేరకు నారాయణఖేడ్ ప్రాంతంలో ఈ నెల 20 నుంచి 29వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడంతో పాటు, జిల్లావ్యాప్తంగా ఫిబ్రవరి 1 నుంచి 20వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు.బోర్వెల్ పంప్‌సెట్ల పూర్తి వివరాలు సేకరించి, మరమ్మతులకు అవసరమైన బోర్లను వెంటనే రిపేర్లు చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా నారాయణఖేడ్ ప్రాంతంలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి తాగునీటి సమస్య రాకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలు సంయుక్తంగా జాయింట్ ఇన్‌స్పెక్షన్లు నిర్వహించి సమస్యలు తలెత్తకముందే పరిష్కరించాలని స్పష్టం చేశారు.
క్రీడా సదుపాయాలపై సమీక్ష :
అంతకు ముందు యువజన సంక్షేమ ఒ క్రీడల శాఖ, ఈఈ పీఆర్, వైద్య శాఖ అధికారులతో క్రీడా సదుపాయాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి పట్టణంలోని స్విమ్మింగ్ పూల్ మరమ్మతులను వేగవంతంగా పూర్తి చేసి, నైపుణ్యం గల సిబ్బందిని నియమించి ఏడాది పొడవునా నిర్వహణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంబేద్కర్ స్టేడియంలోని జిమ్‌లో పాడైన క్రీడా పరికరాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయాలని, స్టేడియం మరమ్మతుల ప్రస్తుత స్థితిగతులపై నివేదిక సమర్పించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. అలాగే మెడికల్ కళాశాలలో సీఎస్ఆర్ ఫండ్స్ సహకారంతో చేపట్టిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులను వెంటనే ప్రారంభించాలని తెలిపారు.
అంగన్‌వాడీ కేంద్రాల విద్యుదీకరణ, మరమ్మతులు
అంగన్‌వాడీ కేంద్రాల విద్యుదీకరణ, చిన్న మరమ్మతులపై ఏసీఎల్‌బీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి (డీడబ్ల్యూ ఓ), విద్యుత్ శాఖ ఎస్‌ఈ, సీపీఓ, ఈఈ పీఆర్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సదుపాయం లేని అంగన్‌వాడీ కేంద్రాలకు వెంటనే విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని, భవనాల్లో అవసరమైన చిన్న మరమ్మతులు పూర్తి చేసి పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు.

## ఇద్దరు భామల పాత కథకు ...కొత్త కథనం

# హాస్యోచితంగా భర్త మహాశయులకు విజ్ఞప్తి మూవీ




ఓ కుటుంబ కథని ఎంచుకుని రవితేజ చేసిన సినిమానే 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సున్నితమైన కథలకు పెట్టింది పేరైన కిశోర్ తిరుమల దర్శకుడు కావడంతో రవితేజని కొత్తగా చూసే అవకాశం ఉంటుందనే ఆశ ప్రేక్షకుల్లో కలిగింది. రామ్ సత్యనారాయణ (రవితేజ), బాలామణి (డింపుల్ హయాతి) భార్యాభర్తలు. తన భర్త రామ్‌పై బాలామణికి ఎంతో నమ్మకం. తను తప్ప వేరే ప్రపంచం తెలియని మనిషి అనుకుంటుంది. తన కుటుంబానికి చెందిన వ్యాపార వ్యవహారాల్లో భాగంగా రామ్ స్పెయిన్ వెళ్లాల్సి వస్తుంది. అక్కడ అనుకోకుండా మానస శెట్టి (ఆషికా రంగనాథ్)తో బంధం ఏర్పడుతుంది. తనకి పెళ్లయ్యిందనే విషయాన్ని దాచి మరీ, తనని తాను సత్య అని పరిచయం చేసుకుని మానసకు దగ్గరవుతాడు. ఏమీ జరగనట్టే ఇంటికి తిరిగొచ్చిన రామ్ సత్యనారాయణ తనపై తన భార్య చూపిస్తున్న ప్రేమతో అప్పుడప్పుడూ అపరాధ భావానికి గురవుతుంటాడు. ఇంతలోనే స్పెయిన్ నుంచి మానస ఇండియాకి వస్తుంది. ఆమె వచ్చాక ఏం జరిగింది? ఇద్దరి మధ్య బంధం కొనసాగిందా? భార్య బాలామణికి ఈ విషయం తెలిసిందా?రామ్ అలియాస్ సత్యకు పెళ్లయ్యిందనే విషయం తెలిశాక మానస ఏం చేసింది? తదితర విషయాల్ని తెరపై హృద్యంగా చిత్రీకరించారు. ఇద్దరమ్మాయిల మధ్య నలిగిపోయిన చాలా మంది కథానాయకుల్ని, కథల్ని గుర్తు చేస్తుంది ఈ చిత్రం. కానీ, హాస్యంపై మాత్రం ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. సందర్భోచితమైన హాస్యంతో సినిమా సరదా సరదాగా సాగుతూ, మంచి కాలక్షేపాన్నిస్తుంది. కిశోర్ తిరుమల సినిమాల్లో కథానాయకులు సరికొత్తగా కనిపిస్తుంటారు. ఈ సినిమా లోనూ అదే పునరావృతమైంది. రవితేజ కొత్తగానే కనిపించారు. ఆయన లుక్, పాత్రలో ఒదిగిపోయిన తీరు, అలవోకగా ఆయన వినోదం పంచిన తీరు బాగుంది. ఆయన గత సినిమాలతో పోలిస్తే ఇది ఎంతో ఉపశమనం. స్పెయిన్ నేపథ్యంలో కథ మొదలవుతుంది. సత్య, వెన్నెల కిశోర్, సునీల్ తదితరులతో రవితేజ చేసే హంగామా బాగా నవ్విస్తుంది. మానస శెట్టి ఇండియాకి వచ్చినప్పటి నుంచి సినిమా మరింత సందడిగా మారిపోతుంది. విరామ సన్నివేశాల వరకూ సినిమా ఆసక్తికరంగా అనిపిస్తుంది. ఆ తర్వాతే కథలో సంఘర్షణ తగ్గింది. మానస శెట్టికి తోడుగా మరో శెట్టి పాత్ర తోడై సన్నివేశాలు సాగిపోతాయే తప్ప కథలో మాత్రం కొత్తగా మారేదేమీ ఉండదు. తొలి సగభాగం తరహాలోనే కథానాయకుడు ఇద్దరు హీరోయిన్ల మధ్య నలిగిపోవడం కనిపిస్తుంటుంది. కాకపోతే బాబాయ్ అంటూ త్రినేత్ర పాత్ర చేసే హంగామా కాస్త నవ్వుల డోసుని పెంచుతుంది. స్పెయినా.. పెయినా.. అంటూ కథలో కొత్త టెన్షన్ మొదలవుతుంది. దాంతో పతాక సన్నివేశాల్లో సంఘర్షణ మోతాదు పెరుగుతుందేమో అనుకుంటాం. కానీ, అందుకు భిన్నంగా ఇలాంటి సమస్యలకు ఓ కొత్త పరిష్కారాన్ని చూపించి.. కథానాయకుడితో ఓ కొత్త విషయాన్ని చెప్పించి కథని ముగించారు. చాలా సార్లు చూసినట్టుగా, అసలు ఉందా లేదా అనిపించే కథతోనే దర్శకుడు నవ్వులు పండించాడు. సోషల్ మీడియాను అనుసరించే వాళ్లను ఇందులోని సంభాషణలు మరింత అలరిస్తాయి. పాటలకు తగ్గట్టుగా సన్నివేశాల రచన సాగలేదనిపిస్తుంది. మొత్తంగా కాలక్షేపానికి ఏమాత్రం ఢోకా లేదు. రవితేజ హుషారైన నటన ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణ. పాత్రలో ఒదిగిపోయి, స్వేచ్ఛగా నవ్వులు పండించారు. ఆయన డ్యాన్సులు ఆకట్టుకుంటాయి. కథానాయికలు డింపుల్ హయాతి, ఆషికా రంగనాథ్ పర్వాలేదనిపిస్తారు. ఆషికా ట్రెండీగా కనిపించింది.'వామ్మో వాయ్యో' పాటలో ఇద్దరి డ్యాన్స్ ఆకట్టుకుంటుంది. సునీల్, వెన్నెల కిశోర్, సత్య, మురళీధర్ గౌడ్, రోహన్.. పాత్రల నేపథ్యంలో పండిన కామెడీ ఈ సినిమాకి హైలైట్. సాంకేతిక విభాగాల్లో సినిమాటోగ్రఫీ, సంగీతం బాగా కుదిరాయి. స్పెయిన్ నేపథ్యంలో సాగే ప్రసాద్ మూరెళ్ల విజువల్స్ ఆకట్టుకుంటాయి. భీమ్స్ పాటలు, చిత్రీకరణ సినిమాకి ప్రధానబలం. కథ కన్నా కూడా వినోదానికే కిశోర్ తిరుమల పెద్ద పీట వేశారు.

## మనశంకరవరప్రసాద్....
## తొలిరోజు 84 కోట్లు వసూళ్లు




'పండగకు వస్తున్నాం.. హిట్ కొడుతున్నాం..' అంటూ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చి సందడి చేశారు చిరంజీవి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదలైంది. ప్రీమియర్స్ నుంచే ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు హిట్ టాక్ రావడంతో మొదటిరోజు వసూళ్లపై అందరిలోను ఆసక్తి నెలకొంది. తాజాగా ఆ వివరాలను నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రీమియర్స్‌తో కలిపి మొదటి రోజు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.84 కోట్లు వసూలుచేసినట్లు వెల్లడించింది. 'మన శంకరవరప్రసాద్ గారు' బాక్సాఫీస్‌ను బద్దలు కొట్టేశారంటూ పోస్టర్‌ను పంచుకుంది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేశారు. కథేంటంటే..: శంకరవరప్రసాద్(చిరంజీవి)నేషనల్ సెక్యూరిటీ ఆఫీసర్. కేంద్రమంత్రి శర్మ (శరత్ సక్సేనా) రక్షణ బాధ్యతల్ని చూస్తుంటాడు. మంత్రి కూడా శంకరవరప్రసాద్‌ని తన కుటుంబసభ్యుడిలా చూస్తుంటాడు. భార్య శశిరేఖ (నయనతార) నుంచి వరప్రసాద్.. విడిపోయిన సంగతి తెలుసుకుని, ఓ బోర్డింగ్ స్కూల్‌లో చదువుతున్న తన పిల్లలతో కలిసి గడిపేలా ఏర్పాట్లు చేస్తాడు మంత్రి. పీఈటీగా ఆ స్కూల్‌లోకి అడుగుపెట్టిన శంకరవరప్రసాద్ తన పిల్లలకు చేరువయ్యాడా? అసలు భార్యతో ఎందుకు విడిపోయాడు? వాళ్ల పెళ్లి ఎలా జరిగింది? ఊహ తెలియని వయసులోనే తండ్రికి దూరమైన పిల్లలకు శంకరవరప్రసాదే తమ తండ్రి అనే విషయం ఎప్పుడు తెలిసింది?కర్ణాటకకు చెందిన మైనింగ్ బిజినెస్‌మ్యాన్ వెంకీ గౌడ (వెంకటేశ్)కీ, శశిరేఖకీ సంబంధం ఏమిటి? విడిపోయిన భార్యాభర్తలు తిరిగి కలుసుకున్నారా, లేదా? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే.

## వివాదంలో యశ్ టాక్సిస్
## మహిళా కమిషన్ నోటీసులు




కన్నడ స్టార్ నటుడు యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'టాక్సిక్' చిత్రం ప్రస్తుతం వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా టీజర్‌ను ఇటీవల చిత్రబృందం విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా టీజర్‌లో అశ్లీలతతో పాటు అభ్యంతరకర సన్నివేశాలు ఎక్కువగా ఉన్నాయంటూ ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆప్ రాష్ట్ర కార్యదర్శి ఉషా మోహన్ ఈ ఫిర్యాదులో పేర్కొంటూ.. టీజర్‌లోని దృశ్యాలు పిల్లల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపేలా ఉన్నాయని, తక్షణమే ఈ టీజర్‌ను సామాజిక మాధ్యమాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన మహిళా కమిషన్ వెంటనే రంగంలోకి దిగింది. టీజర్‌లోని అభ్యంతరకర దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సెన్సార్ బోర్డుకు లేఖ రాసింది. అంతేకాకుండా, దీనిపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆదేశించింది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' అనే ఉపశీర్షికతో రూపొందుతున్న ఈ చిత్ర గ్లింప్స్‌లో ఇంటిమేట్ సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో నెట్టింట పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ విమర్శలపై దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ కాస్త ఘాటుగానే స్పందించారు. ఒక మహిళా దర్శకురాలు అయ్యుండి ఇలాంటి సన్నివేశాలను ఎలా చిత్రీకరించారు అంటూ వస్తున్న కామెంట్లను చూసి తాను ఏమాత్రం ఆశ్చర్యపోవడం లేదని, ఆ విమర్శలను తాను చాలా తేలిగ్గా తీసుకుంటున్నానని ఆమె స్పష్టం చేశారు.



# ఆనాటి ఘటన గుర్తు చేసుకున్న పార్వతి తిరువోతు

తమిళ నటి ఆ పార్వతి తిరువోతు ఓ సినిమా షూటింగ్ లో తనకు జరిగిన చేదు సంఘటన గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తమిళ్ లో ధనుష్ హీరోగా 2013లో మరియన్ అనే సినిమా వచ్చింది. భరత్ బాలా దర్శకత్వం వహించిన ఈ సినిమా అప్పట్లో సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమా షూటింగ్ గురించి మాట్లాడుతూ ' నేను తమిళంలో 'మరియన్' అనే సినిమాలో నటించాను.

షూటింగ్ మొదటి రోజు షూటింగ్ లో హీరో ధనుష్ తో లవ్ సీన్ చేస్తున్నాను ఆ సీన్ లో నన్ను పూర్తిగా నీళ్లలో ముంచేశారు. వాళ్ళు నాపై నీళ్ల పోస్తున్నారు. సీన్ సరిగా రాలేదని మళ్ళి మళ్ళి నీళ్లు పోస్తూనే ఉన్నారు. అప్పుడు చాలా ఇబ్బంది పడ్డాను. కానీ నా చుట్టూ ఎవరూ నన్ను జాగ్రత్తగా చూసుకోలేదు. ఒకానొక సమయంలో నేను వాళ్ళ దగ్గరికి తిరిగి వెళ్లి హోటల్ కి వెళ్లి బట్టలు మార్చుకుని వస్తాను కాస్త బ్రేక్ ఇవ్వండి అని చెప్పను. వాళ్ళు కాదు అది సాధ్యం కాదు అని అన్నారు. నాకు ఇంకా ఓపిక నశించి గట్టిగా అరుస్తూ ' నేను పీరియడ్స్ లో ఉన్నాను. నేను వెళ్లాలి అని అరిచాను. వాళ్ళు ఏమనుకుంటారోనని కూడా నేను అసలు ఆలోచించలేదు. అప్పుడు సెట్ లో 50 మంది ఉన్నారు. వాళ్ళలో ముగ్గురు మాత్రమే అమ్మాయిలు. అవేవి పట్టించుకోకుండా నేను వెళ్ళిపోయానన్నారు. బట్టలు మార్చుకుందామన్న అదనంగా డ్రెస్ తెచ్చుకోక పోవడంతో ఇబ్బంది పడ్డానని వివరించారు.

## మీనాక్షి చౌదరి పండగ సందడి
## అనగనగా ఒకరాజుతో మళ్లీ నేడు రాక

టాలీవుడ్‌లో 'లక్కీ హీరోయిన్'గా పేరు తెచ్చుకున్న అందాల భామ మీనాక్షి చౌదరి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ జోష్‌లో కొనసాగుతోంది. గత ఏడాది సంక్రాంతికి విడుదలైన 'వస్తున్నాం' సినిమాతో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఆమె, ఇప్పుడు మరోసారి పండగ సీజన్‌ను టార్గెట్ చేస్తోంది. యంగ్ హీరో నవీన్ పోలిశెట్టితో కలిసి నటించిన తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు' తో ఈసారి కూడా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి స్పందన తెచ్చుకోగా, ప్రమోషన్స్‌లో మీనాక్షి చౌదరి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ముఖ్యంగా ప్రీ రిలీజ్ ఈవెంట్స్, ఇంటర్వ్యూల్లో ఆమె మాట్లాడిన సరదా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇటీవల ఓ ప్రమోషనల్ ఈవెంట్‌లో తనకు కాబోయే భర్త గురించి మాట్లాడిన మీనాక్షి చౌదరి, కొన్ని ఆసక్తికరమైన 'కండిషన్స్' పెట్టి అందరినీ నవ్వులు పూయించింది. తన భర్త డాక్టర్, నటుడు లేదా మిస్టర్ ఇండియా మాత్రం అసలు కాకూడదని స్పష్టం చేసింది. తాను ఇప్పటికే సినిమా రంగంలో ఉన్నానని, ఇంట్లో మరోసారి అదే ప్రొఫెషన్ అవసరం లేదని చమత్కారంగా వ్యాఖ్యానించింది. అంతేకాదు, తన జీవిత భాగస్వామికి 100 ఎకరాల పొలం ఉండాలి అంటూ చెప్పిన మాటలు ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యవసాయం, పల్లెటూరి వాతావరణం అంటే తనకు చాలా ఇష్టమని తెలిపింది.ఇక ఇంటి పనుల విషయంలో కూడా మీనాక్షి తన స్టైల్‌లో కండిషన్స్ పెట్టింది. వంట చేయడం, బట్టలు ఉతకడం, ఐరన్ చేయడం వంటి పనులు రావాలని చెప్పి నవ్వులు పూయించింది. అబ్బాయికి గతంలో బ్రేకప్స్ ఉన్నా తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే పొడవుగా ఉండాలని మాత్రం కచ్చితంగా చెప్పింది. రోజుకు రెండు మూడు సార్లు లవ్ ప్రపోజ్ చేస్తూ, గిఫ్ట్ ఇచ్చే వ్యక్తే తన 'రాజు' అంటూ సరదాగా పేర్కొంది. ఇటీవల కొంతకాలంగా మీనాక్షి చౌదరికి టాలీవుడ్ హీరోలతో ప్రేమాయణం ఉందంటూ పలు రూమర్స్ వినిపించాయి. అయితే వాటన్నింటినీ ఆమె ఖండిస్తూ, పూర్తిగా అబద్ధమని కొట్టి పారేసింది. ప్రస్తుతం తన పూర్తి ఫోకస్ సినిమాలపైనే ఉందని స్పష్టం చేసింది. 'అనగనగా ఒక రాజు' సినిమాతో పాటు మీనాక్షి చౌదరి ఇతర భాషల్లోనూ బిజీగా ఉంది. కోలీవుడ్ స్టార్ హీరో విక్రమ్ నటిస్తున్న 63వ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే తమిళంలో 'వృషకర్మ' అనే చిత్రంలోనూ కీలక పాత్ర పోషిస్తోంది.



## జపాన్‌లో పుష్ప-2 విడుదల
## జపాన్ చేరుకున్న హీరో అల్లు అర్జున్

ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన 'పుష్పరాజ్' ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 16న జపాన్‌లో 'పుష్ప 2: ది రూల్' భారీ స్థాయిలో విడుదల కానున్న నేపథ్యంలో, ఈ చిత్ర ప్రమోషన్ల కోసం బన్నీ స్వయంగా రంగంలోకి దిగారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి జపాన్ రాజధాని టోక్యోకు చేరుకున్నారు. సోమవారం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో భార్య స్నేహా రెడ్డి, పిల్లలు అయాన్, అర్హలతో కలిసి కనిపించిన బన్నీ టోక్యో చేరుకున్నట్లు తెలుస్తుంది. టోక్యోలోని తన హోటల్ గది నుంచి నగర అందాలను చూపిస్తూ అల్లు అర్జున్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటో ప్రస్తుతం వైరల్ అవుతోంది.సినిమా విషయానికి వస్తే.. జపాన్ పంపిణీ సంస్థలు 'గీక్ పిక్చర్స్', 'షోచికూ' సంయుక్తంగా ఈ చిత్రాన్ని అక్కడ విడుదల చేస్తున్నాయి. జపాన్ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఈ సినిమాను అక్కడ 'పుష్ప కున్రిన్' అనే టైటిల్‌తో విడుదల చేస్తున్నారు. సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో రష్మిక మందన్న 'జాతర' ఎపిసోడ్ మరియు ఫహాద్ ఫాసిల్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్ జపాన్ ఆడియన్స్‌ను కూడా మెప్పిస్తాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ అందించిన పాటలు ఇప్పటికే గ్లోబల్ వైడ్ వైరల్ అయ్యాయి. భారత్‌లో ఐదు భాషల్లో విడుదలైన 'పుష్ప 2', ఇప్పటికే సంచలన వసూళ్లతో 'ఇండస్ట్రీ హిట్'గా నిలిచింది. ఇప్పుడు జపాన్ మార్కెట్‌ను కూడా కొల్లగొట్టడం ద్వారా ఇండియన్ సినిమా ఖ్యాతిని మరింత పెంచాలని మైత్రీ మూవీ మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

**PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.**
**RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com**